AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 15 సంచిక : 95 | మంగళవారం 14, జనవరి 2025 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | ఉత్తరాంధ్ర | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00






పాఠకులు, ప్రకటన కర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులకు సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు. రేపు మా కార్యాలయానికి సెలవు. పునర్దర్శనం గురువారం.



మీ
దాస్ యం
సీఎండి




## 'జడ్ మోడ్'
# టన్నెల్ ఏర్పాటు

వివరాలు 2లో..

- జమ్ముకశ్మీర్‌లో ప్రారంభించిన ప్రధాని మోదీ
- పటిష్ట భద్రతను ఏర్పాటు చేసిన అధికారులు
- జడ్ మోడ్ సొరంగం పొడవు 6.5 కిలోమీటర్ల
- టన్నెల్ నిర్మాణం కోసం ఏకంగా రూ.2,500 కోట్లు ఖర్చు

## తెలుగు ప్రజలకు సిఎంల
# శుభాకాంక్షలు




కొత్త ఏడాదిలో వచ్చే తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి. మూడు రోజుల పాటు జరిగే ఈ పండుగ తొలిరోజు భోగి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు తెలుగు ప్రజలకు భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. భోగిమంటలతో సమస్యలు తీరిపోయి ప్రతి ఇంటా భోగ భాగ్యాలు కలగాలని ఇద్దరు సీఎంలు ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికి సీఎం చంద్రబాబు భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# పెట్టుబడులకు నెలవు తెలంగాణ



- ప్రపంచ వేదికపై ఫ్యూచర్ సిటీ
- కొత్త పరిశ్రమల ప్రగతిపై చర్చ
- సీఎం రేవంత్ రెడ్డి

వార్త 4లో

పెట్టుబడులకు గమ్య స్థానంగా ఇప్పటికే తెలంగాణ దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. దేశ విదేశాల్లో పేరొందిన కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో అనుకూలమైన వాతావరణముందని అభిప్రాయపడ్డారు. ఫ్యూచర్ సిటీగా వెలుగొందుతున్న హైదరాబాద్ సిటీలో ఉన్న సానుకూలతలను ప్రపంచ వేదికపై పరిచయం చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానం అందరినీ ఆకర్షిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.



వార్త 2లో

# పేదల సొంత ఇంటి కల నెరవేరబోతోంది

- పేదలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తోంది
- మోడల్ ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన పొంగులేటి



# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్

ఎమ్మెల్యే సంజయ్‌పై దాడిపై కేసు

వార్త 2లో

## భోగి వేడుకల్లో పాల్గొన్న
# మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి మొదలైంది. మకర సంక్రాంతికి ముందు రోజు వచ్చే భోగి పండుగను తెలుగు ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. పిల్లలు, పెద్దలు ఉదయాన్నే వీధుల్లో భోగి మంటలు వేసి సందడి చేశారు. సామాన్య ప్రజలతోపాటు సినీ, రాజకీయ ప్రముఖులు సైతం భోగి వేడుకల్లో పాల్గొన్నారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఇంట్లో భోగి సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్‌రావు పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

వార్త 2లో



# సందడిగా కైట్ ఫెస్టివల్

వార్త 2లో



# రోడ్డు భద్రత గురించి తెలుసుకోండి

# మరెక్కడా లేని విధంగా తెలంగాణ పథకాలు



వార్త 2లో



వార్త 2లో

# టూరిజం హబ్‌గా తెలంగాణ

# ఇన్స్పైర్ రాయల్ ప్రతిభా పురస్కారాన్ని అందుకున్న ఏఎస్ఐ పల్లె కిషోర్ కుమార్

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

పాన్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162వ జయంతిని పురస్కరించుకొని ఇన్స్పైర్ రాయల్ ప్రతిభా అవార్డు 2024 పురస్కారాల కార్యక్రమం మైసూర్ లోని కింగ్స్ కోర్ట్ లో నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రపంచ శాంతి దూత అమెరికన్ యూనివర్సిటీ ఛాన్సెలర్ ప్రొఫెసర్ డా. మధు క్రిషన్ మాట్లాడుతూ. పల్లె కిషోర్ కుమార్ తను చేసిన పలు సేవా కార్యక్రమాలు గుర్తించి మరియు అతను తన తబలా వాయిద్యంలో నైపుణ్యాన్ని గుర్తించి ఈ యొక్క అవార్డు ఇవ్వడం అయినది అందువలన సమాజంలో ప్రతి ఒక్కరూ ప్రపంచ శాంతి, సౌభ్రాతుత్వం కోసం పాటుపడాలని. మరియు సమాజ సేవ చేయాలని పిలుపునిచ్చారు. సామాజిక వేత్తగా బలహీన వర్గాలకు చేస్తున్నా సేవల్ని గుర్తించి జాతీయ పురస్కారానిచ్చి ఘనంగా



సత్కరించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రెక్టర్ ప్రొతిమా, సౌత్ ఇండియన్ పీస్ అంబాసిడర్ డా. అద్దంకి రాజా యోనా, కన్నడ సాహితీ వేత్తలు, కన్నడ రాజకీయ నేతలు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట, అక్షర ప్రతినిధి:**

సూర్యాపేటజిల్లా ప్రజలకు సంక్రాంతిపండుగశుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి పండుగ ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, రైతులు పాడి పంటలతో తులతూగి, ఆయా రంగాల్లో శ్రేయస్సు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ మన సంప్రదాయాలకు, సంస్కృతికి ప్రతీకని ఈ పండుగ అందరిలో స్నేహభావం, సంతోషం, శ్రేయస్సు తీసుకురావాలని తెలిపారు.ప్రజలందరూ పండుగనుసంప్రదాయబద్ధంగా జరుపుకోవడంతో పాటు, స్వీయ భద్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని ఆందరు హెల్మెట్,సీట్ బెల్ట్ వాడుతు ప్రయాణాలు చేయాలని సూచించారు. పండుగ ప్రతి ఒక్కరి కుటుంబాల్లో ఆనందం నింపాలని, సుఖ సంతోషాలతో నిండిన జీవితం గడపాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకాంక్షించారు.

# ప్రాంతీయ రవాణా అథారిటీ సభ్యుడు( ఆర్టిఏ ) గా గజ్జెల్లి వెంకన్న నియామకం



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా సీనియర్ కాంగ్రెస్ నేత నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న ను ఖమ్మం జిల్లా ప్రాంతీయ రవాణా అథారిటీ సభ్యుడు( ఆర్టిఏ ) మెంబర్ గా నియామకం చేశారు.రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నుండి వచ్చిన ఆర్టిఏ నెంబర్ నియామక పత్రాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుపువ్వాల దుర్గాప్రసాద్ అందించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన మంత్రి పొన్నం ప్రభాకర్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జిల్లా మంత్రులు పొంగులేటి తుమ్మలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య జిల్లా వివిధ విభాగాల అధ్యక్షులు కొత్తా సీతారాములు సయ్యద్ గౌస్ మొక్కా శేఖర్ గౌడ్ బొడ్డు బొందయ్య కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు పల్లెబోయిన భారతి–చంద్రం మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ నాయకులు చోటా బాబా నాయకులు పాల్గొన్నారు.

# యువత మంచి కార్యక్రమాలలో భాగస్వాములు కావాలి





## ఇబ్రహీంపట్నం ఏసిపి రాజు తులేకలాన్ లో నాగటి భాస్కర్ స్మారక క్రీడోత్సవాలు ప్రారంభం.

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

యువత చదువుతో పాటు సమాజానికి ఉపయోగపడే మంచి కార్యక్రమాలలో కూడా భాగస్వాములు కావాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు అన్నారు. ఇటీవల ఆకస్మికంగా మరణించిన ఉద్యోగ సంఘాల నాయకుడు నాగటి భాస్కర్ స్మారకార్థం తులేకలాన్ గ్రామంలో నిర్వహిస్తున్న క్రీడోత్సవాలను జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉన్న అసమానతలు , సామాజిక రుగ్మతలను దూరం చేసేందుకు యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు. దుర్వ్యసనాలకు దూరంగా యువత క్రమశిక్షణతో నైతికంగా ఎదగడానికి క్రీడలు దోహదం చేస్తాయని చెప్పారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించిన నాగటి భాస్కర్ ఉద్యోగ సంఘాల నేతగా ఈ ప్రాంతంలో విశేషమైన సేవలు అందించారని గుర్తుచేశారు. ప్రజలకు మెరుగైన సేవలందించినవారు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని అన్నారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు నాగటి నరేష్ , కళ్యాణ్ ల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యాచారం సిఐ నర్సింహ్మారావు , ఎస్ఐ రామకృష్ణ , మండల %దీ=వా% అధ్యక్షుడు బుగ్గరాములు , జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు బూడిద రాంరెడ్డి , మాజీ ఎంపిటిసి నాగటి నాగమణి , మాజీ సర్పంచులు యాదగిరి , బీరప్ప , ఉపసర్పంచ్ రాజిరెడ్డి , సొసైటీ వైస్ ఛైర్మన్ రవీందర్ రెడ్డి ,ఉద్యోగ సంఘాల నాయకులు మారయ్య , మక్కపల్లి రాజు , అరుణ గిరి , శ్రవణ్ , చిలుకల సత్యం , హనుమండ్ల గణేష్ , కొర్వి శ్రీకాంత్ , యూత్ నాయకులు పంబలి నగేష్ , అంగద్ కుమార్ , గుజ్జ గిరి , దయ్యాల కిషన్ , నర్సింహ్మ , ఆంజనేయులు , బాష , వీరన్న , జనార్దన్ రెడ్డి , జగన్ యాదవ్ , అచ్చన జంగయ్య , రవి , శ్రీనివాస్ , జంగారెడ్డి , ప్రవీణ్ , మహేందర్ యాదవ్ , అచ్చన మహేష్ , బండి పాండు , గణేశ , మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం:

**నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి**



**నడిగూడెం, అక్షిత న్యూస్ :**

మహిళల ఆర్థికాభివృద్దే తెలంగాణ ప్రజా ప్రభుత్వం లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని గ్రామాల్లో మహిళలకు రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ల ఆదేశానుసారం సోమవారం కోదాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నడిగూడెం మండలానికి సంబంధించిన మహిళలకు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్స్ కాపీలను అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ముదిరెడ్డి నళిని వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవబత్తిని రమేష్ ప్రసాద్,రామిని విజయవర్ధన్ రెడ్డి, గోపాలదాసు గోవిందు, పోలంపల్లి వీరయ్య,ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు

**–రాయల నాగేశ్వరరావు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్**



**ఖమ్మం / అక్షిత బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.సంక్రాంతి అంటేనే అచ్చ తెలుగు పండుగని పంటల పండుగలైన భోగి సంక్రాంతి కనుమ అందరి జీవితాల్లో సుఖ సంతోషాలను శ్రేయస్సునుఆయురారోగ్యాలను తీసుకురావాలని ఆకాంక్షించారు.భోగి మకర సంక్రాంతి పర్వదినాలకు మన సంస్కృతిలో గొప్ప ప్రాముఖ్యత ఉందన్నారు.భోగి మంటలు రంగ వల్లులు హరిదాసుల కీర్తనలు గంగిరెద్దుల ఆటలు గాలిపటాల సందళ్లు పైరుపచ్చల కళకళలు రైతు లోగిళ్ళలో ధాన్యం రాసులు పిండి వంటల ఘుమఘుమలు బంధుమిత్రుల సందళ్లతో కనువిందు చేసే మన అందరి పండుగ సంక్రాంతి అని అన్నారు.ఈ శుభ సందర్భంగా సమాజంలో ప్రేమ ఆప్యాయత సోదర భావం సౌభ్రాతత్వం వెల్లివిరియాలని పేర్కొన్నారు..

# ఇబ్రహీంపట్నం మండల బిజెపి నూతన అధ్యక్షునిగా గోదాల శేఖర్ రెడ్డి నియామకం

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

ఇబ్రహీంపట్నం మండల బిజెపి నూతన అధ్యక్షునిగా గోదాల శేఖర్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాయపోలు గ్రామానికి చెందిన గోదాల శేఖర్ రెడ్డి ఆదివారం రోజు రంగారెడ్డి జిల్లా బిజెపి ఇంచార్జ్ అశోక్ రెడ్డి చేతుల మీదుగా ఇబ్రహీంపట్నం మండల బిజెపి నూతన అధ్యక్షుని నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా గోదాల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ నా పైన నమ్మకం ఉంచి ఈ పదవిని అప్పగించినందుకు రాష్ట్రస్థాయి నాయకత్వానికి, జిల్లాస్థాయి నాయకత్వానికి, మండల స్థాయి నాయకత్వానికి ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా గతంలో నాకు బీజేవైఎం హోదాలో పనిచేసిన అనుభవం ఉండడంతో బిజెపి బలోపేతానికి కృషిచేసి, త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలలో బిజెపి విజయానికి నా వంతు కృషి చేస్తానని , ఇబ్రహీంపట్నం మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామ కమిటీని ఏర్పాటు చేసి, బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రతి గ్రామంలో బిజెపి బలోపేతానికి కృషి చేస్తానని,బిజెపి నాయకులు,కార్యకర్తలు, బీజేవైఎం యువ మోర్చా నాయకులు, ఏబీవీపీ నాయకులు, బజరంగ్దళ్ నాయకులు, ఎస్సీ మోర్చా నాయకులు నాకు సలహాలు సూచనలు ఇచ్చి బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని ఆశిస్తూ, మరోసారి అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.





# వెయ్యి మందికి మహా అన్నదానం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని పులిమేడు ఆశ్రమం ప్రధాన గురుస్వామి దేశిడి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శబరిమల అయ్యప్ప స్వామి దర్శన యాత్ర కార్యక్రమంలో శబరి ఎక్స్ప్రెస్ లో అయ్యప్ప మాలధారణ స్వాములకు రైలు ప్రయాణికులకు అందరికీ సుమారు 1000 ఒక వెయ్యి మందికి రైలులో అల్పాహారం, మహా అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ డి.శేఖర్ రెడ్డి గురుస్వామి మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా శబరి యాత్ర చేస్తున్నామని గత పది సంవత్సరాలుగా సంఘసంస్కర్త, ప్రజాసేవకుడు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని ఆదర్శంగా తీసుకుని పులిమేడు ఆశ్రమ స్వాములు బస్సులో శబరి యాత్రకు వెళ్ళినప్పుడు వివిధ పుణ్యక్షేత్రాలలో అన్నదాన, వస్త్ర దాన కార్యక్రమాలను నిర్వహించే వాళ్ళమని అదేవిధంగా రైలులో ప్రయాణం చేసినప్పుడు రైలులోని ప్రయాణికుల అందరికి అల్పాహారం, అన్నప్రసాదాన్ని అందించారు. అదేవిధంగా ఈ సంవత్సరం బిఎల్ఆర్ బ్రదర్స్ సహకారంతో రైలులో దాదాపుగా వెయ్యి మందికి అల్పాహారం అన్న ప్రసాదం పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా పులిమేడు ఆశ్రమ స్వాములందరూ ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆదర్శంగా తీసుకుని ఒక మాలవేసిన సమయంలోనే కాక ఎప్పుడూ వివిధ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారన్నారు.కార్యక్రమంలో 25 వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకి రాంరెడ్డి 27వ వార్డు ఇంచార్జ్ గొట్టిముక్కల లక్ష్మణ్ గురు స్వామి, దేశిడి కిషోర్రెడ్డి, రంగారావు, దప్పు శ్రీనివాస్ కుప్పాల శ్రీనివాస్, తాళ్ల వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, మందడి రవీందర్రెడ్డి రామారావు బుల్లెట్ రాజా శ్యాంసుందర్ రెడ్డి, ఓరుగంటి శివ, యాదిరెడ్డి, రమేష్ గౌడ్, కొండల్ నరేందర్ పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇండ్ల సర్వే వివరలు...

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

24 గ్రామ పంచాయతీ సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల మొత్తము అప్లికేషన్స్ 9569, మొత్తము దరఖాస్తులు సర్వే పూర్తికాబడిన 9569దరఖాస్తులు పార్షెలీ సేవుడ్ 388,దరఖాస్తులు సబ్మిట్ 9181 దరఖాస్తు చేసుకుని మరణించిన వారు 26 మంది,నాట్ ఇంట్రెస్టేడ్ నాట్ విల్లింగ్ 207 మంది ప్రజా పాలన నాట్ అప్పిరింగ్ 176 ట్రాన్స్ఫర్ దరఖాస్తులు 11 మైగ్రేటెడ్ 69మంది ఉన్నారని ఎం పీ డి ఓ లక్ష్మప్ప తెలిపారు.

# కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

**బిసి నేత లింగంగౌడ్**



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు బీసీ డిక్లరేషన్ పేరుతో కామారెడ్డిలో పెద్ద ఎత్తున బీసీల సభ నిర్వహించి బీసీలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బీసీలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని చెప్పి వాగ్దానాలు ఇచ్చిందని వెంటనే సంక్రాంతి కానుకగా బీసీ ప్రజలకు సిఎం రేవంత్ రెడ్డి అందించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల కులాల అభివృద్ధి కోసం సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ప్రతి బీసీ కుటుంబానికి ఎలాంటి పూచీకత్తు లేకుండా రూ.5 లక్షల రుణం మంజూరు చేయాలని అంతేకాకుండా ప్రభుత్వం సివిల్ కన్స్ట్రక్షన్స్ మెయింటెనెన్స్, కాంట్రాక్టర్లు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని జాజుల పేర్కొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# పద పదవే గాలిపటమా

## సంపాదకీయం...

**పంచవన్నెల పతంగులకు మాంజా దారం కట్టి, ఆకాశంలోకి ఎగరేస్తుంటే.. ఎవరికైనా తామే ఆకాశంలో ఎగురుతున్నంత ఉత్సాహం కలుగుతుంది. ఇంద్రధనుస్సు రంగుల్లా వైవిధ్యంగా రూపుదిద్దుకున్న గాలిపటాలను మనదేశంలో సంక్రాంతి పండగ రోజుల్లో పెద్దలు, పిల్లలతో పోటీ పడుతూ ఎగరేస్తారు. 'పద పదవే ఒయ్యారి గాలిపటమా!' అని సముద్రాల వారు చెప్పినట్లు.. ఆకాశంలో పక్షిలాగా ఎగిరే ఈ గాలిపటాల కోసం కొన్ని దేశాల్లో ఉత్సవాలు జరుపుతారు. అలా గాలిపటాలు ఎగరేయడంలో రకరకాల నమ్మకాలు ప్రచారంలో ఉన్నాయి. మరి కొన్ని దేశాలు దీనిని క్రీడగా ప్రోత్సహిస్తున్నాయి.**




### మొదట్లో ఎండిన ఆకులను పతంగులుగా

ఎగరవేసేవారట. ఆ తర్వాత వార్తాపత్రికలను చింపి కొబ్బరి ఈనెలు, ఉడకబెట్టిన మైదాపిండిని ఉపయోగించి పతంగులు తయారుచేసుకునే వాళ్లు. ఇప్పుడు మార్కెట్లో కొన్ని వేల రకాల గాలిపటాలున్నాయి. వాటికి విభిన్నమైన పేర్లు కూడా ఉన్నాయి. రెండు కళ్లున్న గాలిపటాన్ని 'గుడ్లందార్' అని, ఒంటికన్ను ఉన్నదాన్ని 'గుడ్డి లంగోటి' అని, పెద్ద పతంగిని 'అద్దా' అని పిలిచేవారు. ఇవే కాదు.. విభిన్నమైన రకాల్లో, వర్ణాల్లో ఎన్నో గాలిపటాలు మార్కెట్లో కొలువుదీరతాయి. అయితే కాలక్రమేణా ఇలాంటి పతంగులు అరుదుగానే కనిపిస్తున్నాయి. మోడ్రన్ గాలిపటాలు ఎక్కువ మందిని ఆకట్టుకుంటున్నాయి. పగలే కాదు.. రాత్రి పూట ఎగరేయడానికి కూడా ప్రత్యేకమైన గాలిపటాలు రూపొందుతున్నాయి. చిన్న చిన్న ఎల్ఈడీ లైట్లతో వెలిగిపోతూ ఎగిరే పతంగులు చీకట్లో మిలమిలా మెరిసే నక్షత్రాలను తలపిస్తాయి.

### పిల్లలకు ఆరోగ్యం..

సంక్రాంతి చలికాలంలో వస్తుంది. ఆ కాలంలో వివిధ ఆరోగ్య సమస్యలు, ఇన్ఫెక్షన్ల బెడద ఎక్కువగా ఉంటాయి. సూర్యరశ్మి మన శరీరాన్ని తాకే సమయం కూడా తక్కువే. అందుకే ఉదయం పూట లేలేత సూర్య కిరణాలను ఆస్వాదిస్తూ పతంగులను ఎగరేయడం వల్ల సూర్యరశ్మి నుంచి విటమిన్ 'డి' ఎక్కువగా అందుతుంది. ఎండ వల్ల కలిగే ప్రయోజనాలన్నీ పొందచ్చు. ఎగిరే గాలిపటాలను వీక్షించడం వల్ల కంటిచూపు మెరుగవుతుంది. ఏడాది పొడవునా తమ ఆశలూ, ఆశయాలూ కూడా గాలిపటాల్లా ఎత్తుగా ఎగరాలన్నంతగా పిల్లలు సంబరపడిపోతారు. రకరకాల ఆకారాల్లో పతంగులను ఎగరవేస్తూ, ఆకాశంలో అవి చేసే విన్యాసాలు చూస్తూ కేరింతలు కొడతారు. పెద్దలు కూడా పిల్లలతో కలిసి ఆనందాన్ని పంచుకుంటారు. పిల్లల కన్నా పెద్దవాళ్లే వీటిని ఎక్కువగా ఎగరవేస్తున్నారని అధ్యయనాలు తెలుపుతున్నాయి. అంటే పతంగులంటే ఎంతగా ఇష్టపడుతున్నారో అర్థమవుతుంది.

### వివిధ చోట్ల.. విభిన్నంగా..

పురాతనమైన క్రీడల్లో గాలిపటాలు ఒకటి. మూడు వేల ఏళ్లుగా మానవులు గాలిపటాలను ఎగరవేస్తున్నారు. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. తమిళనాడు, రాజస్థాన్, గుజరాత్‌లలో కూడా సంక్రాంతి సమయంలో గాలిపటాలు ఎగురవేస్తారు. గుజరాత్‌లో 'ఉత్తరాయణ్' పేరుతో ఇంటర్నేషనల్ కైట్ ఫెస్టివల్ నిర్వహిస్తారు. తెలంగాణ, రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాల్లోని అనేక నగరాల్లో గాలిపటాలను ఎగరేయడంలో ఒక వేడుకగా సిద్ధమవుతాయి. అయితే అహ్మదాబాద్‌లో పతంగుల పండగ జనవరి 13న మొదలై మూడు రోజుల పాటు జరుగుతుంది. జనవరి 13న అక్కడ జాతీయ సెలవు రోజుగా ప్రకటించింది. ఇక్కడ 2012లో అత్యధికంగా 42 దేశాల నుంచి వచ్చిన టూరిస్టులు పతంగుల పండగలో పాల్గొని రికార్డుల కెక్కారు. సబర్మతీ తీరంలో ఎన్నో వేల గాలి పటాలను ఒకేసారి ఎగరేసి– చూపరులను ఆకట్టుకుంటారు. ఇక్కడకు ప్రతిఏడాది ఐదు లక్షల మంది ప్రేక్షకులు గాలిపటాలను చూసేందుకే వస్తుంటారు.

### చైనాలో పెద్ద మ్యూజియం..

అంగరంగ వైభవంగా పతంగుల పండగ జరుపుకునే దేశం చైనా. ఏప్రిల్‌లో వారం రోజుల పాటు పండగను ఇంటిల్లిపాదీ ఎంతో వేడుకగా జరుపుకొంటారు. దీనికి సంబంధించి ప్రముఖమైన నగరం వైఫాంగ్. పతంగుల ఉత్సవాల సమయానికి దేశవ్యాప్తంగా చాలా మంది టూరిస్టులు ఇక్కడికి చేరుకుంటారు. ఎన్నో రంగుల్లో, సైజుల్లో, ఆకారాలతో గాలిపటాలు కనువిందు చేస్తాయి. వీటిలో ఎక్కువగా కనిపించేవి డ్రాగన్ కైట్లే. స్వహస్తాలతో చేసిన గాలిపటాలకు డిమాండ్ ఎక్కువ. నగరమంతా దీపాలతో అలంకరిస్తారు. ప్రపంచంలోనే అతి పెద్దదిగా 'వైఫాంగ్ కైట్ మ్యూజియం' పేరు తెచ్చుకుంది. ఇక్కడ అనేక రకాల గాలిపటాలను చూడవచ్చు.

### అంతర్జాతీయంగా..

నేడు ఎక్కువగా అభివృద్ధి చెందుతున్న క్రీడల్లో ఒకటి గాలిపటాలను ఎగరవేయడం. అయితే జపాన్‌లో బరువుగా ఉండే పతంగులు ఎక్కువ. కొన్ని గాలిపటాలు రెండు టన్నుల బరువుంటాయి కూడా. 600 మీటర్ల పొడవున్న గాలిపటాలను 'చైనా' అని పిలుస్తారు. గతంలో జపాన్‌లో ఓ కంపెనీ తయారు చేసిన గాలిపటం గంటకు 193 కిలోమీటర్ల వేగంతో.. సుమారు 180 గంటలపాటు గాల్లో ఎగురవేసి రికార్డు సృష్టించింది. మరో కంపెనీ వరుసలో 11,284 గాలిపటాలను ఎగరేసి రికార్డుల్లోకి ఎక్కింది. థాయిలాండ్‌లో పతంగులను ఎగరేయడంలోనూ 78 నియమాలు ఉన్నాయి. గాలిపటం ఎగరేయడం ఓ సరదానే కానీ జపనీయులకు మాత్రం బిడ్డల ఆరోగ్యం కోసం ప్రార్థించే క్రతువు. గాలిపటం ఎంత పైకి ఎగిరితే బిడ్డడి ఆరోగ్యం అంత బాగుంటుందని వారి నమ్మకం. ప్రత్యేకంగా 'రొక్కాకు' అనే పోటీ పతంగులు ఫేమస్.

### ప్రతి ఏటా ఐదు కోట్ల కైట్స్..

అమెరికాలో పతంగుల పండగకు కేరాఫ్ అడ్రస్‌గా వాషింగ్టన్ నిలుస్తుంది. ఇక్కడ ప్రతి ఏడాది ఆగస్టు 3వ వారం గాలిపటాల పండగను నిర్వహిస్తారు. దాదాపు 45 కిలోమీటర్ల పొడవున్న 'లాంగ్ బీచ్ పెనిన్సులా' ఈ వేడుక కోసం ముస్తాబవుతుంది. అంతర్జాతీయ కైట్ ట్రేడ్ అసోసియేషన్ నిర్వహించిన ఓటింగ్‌లో వాషింగ్టన్ పతంగుల పండగ గొప్పదిగా మొదటి స్థానాన్ని పొందింది. పిల్లలూ పెద్దలూ రకరకాల గాలిపటాలను ఎగరవేస్తూ సంతోషిస్తుంటారు. పతంగుల చరిత్ర, కళ, శాస్త్రానికి సంబంధించి అనేక అంశాలను తెలియజేసే 'వరల్డ్ కైట్ మ్యూజియం' కూడా ఇక్కడే ఉంది.

### టూరిస్టులతో సందడి..

ఏటా జులై నెలలో ఇండోనేషియాలో అంతర్జాతీయ స్థాయిలో పతంగుల పండగ నిర్వహిస్తారు..

---

# ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా నోముల చిరంజీవి



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) రామన్నపేట మండల నూతన అధ్యక్షుడిగా నీర్నేముల గ్రామానికి చెందిన నోముల చిరంజీవి ఎన్నికైనట్లు ఏమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ మాదిగ, నియోజకవర్గ ఇంచార్జి మేడి శంకర్ లు తెలిపారు. ఈ మేరకు ఆదివారం స్థానిక మండల కేంద్రంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నోముల చిరంజీవి మాట్లాడుతూ.... నామీద నమ్మకంతో నన్ను మండల అధ్యక్షులుగా ఎంపిక చేసినందున నాయకులు మల్లయ్య, నల్ల స్వామీ, పాపన్న, నకిరేకంటే రవి, మేడి స్వామిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


# సబ్బండ వర్గాల కన్నుల పండువ కావాలి

## ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

## నల్లమోతు భాస్కర్ రావు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ అందరి కుటుంబాల్లో ఆనందం నింపాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజల జీవితాల్లో నిత్యం కాంతులు విరాజిల్లేలా దేవతలంతా దీవించాలని, ప్రజలంతా సంతోషంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలని కోరారు. ప్రతీ ఇంటా సుఖశాంతులు, సౌభ్రాతృత్వం, సౌభాగ్యం వెల్లివిరియాలని భగవంతుణ్ణి కోరుకుంటున్నట్టు తెలిపారు. ప్రజలందరికీ భోగి...భోగభాగ్యాలను కలిగించాలని, మకర సంక్రాంతి...మనందరికీ సకల సంపదలు కలిగించి సుఖసంతోషాలతో తులతూగేలా చేయాలని, కనుమ....సకల జనుల, సబ్బండ వర్గాల కన్నుల పండువ కావాలని భాస్కర్ రావు ఆకాంక్షించారు.




# పెట్టుబడులకు నెలవు తెలంగాణ

## ప్రపంచ వేదికపై ఫ్యూచర్ సిటీ

## కొత్త పరిశ్రమల ప్రగతిపై చర్చ

## సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

పెట్టుబడులకు గమ్యస్థానంగా ఇప్పటికే తెలంగాణ దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. దేశ విదేశాల్లో పేరొందిన కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో అనుకూలమైన వాతావరణముందని అభిప్రాయపడ్డారు. ఫ్యూచర్ సిటీగా వెలుగొందుతున్న హైదరాబాద్ సిటీలో ఉన్న సానుకూలతలను ప్రపంచ వేదికపై పరిచయం చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానం అందరినీ ఆకర్షిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తొలి ఏడాదిలోనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, అభివద్ధి పనులన్నీ తెలంగాణను బలమైన ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టాయని అన్నారు. జూబ్లీహిల్స్ లోని నివాసంలో పరిశ్రమల శాఖపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారుజనవరి 20 నుంచి దావోస్ పర్యటన నేపథ్యంలో రాష్ట్రంలో పెట్టుబడుల సమీకరణ, వాటి పురోగతిని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమీక్షించారు. గత ఏడాది ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న ఏయే కంపెనీలు రాష్ట్రంలో కార్యకలాపాలను ప్రారంభించాయి.. అవి ఏయే దశలో ఉన్నాయని ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. తొలి ఏడాదిలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయని ముఖ్య మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. గత ఏడాది దావోస్ లో జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో చేసుకున్న ఒప్పందాలతో రాష్ట్రానికి రూ.40232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 14 ప్రముఖ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు వచ్చాయి. దాదాపు 18 ప్రాజెక్టులకు ఒప్పందాలు కుదిరాయి. వీటిలో దాదాపు 17 ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. పది ప్రాజెక్టులు వివిధ దశల్లో వేగం పుంజుకు న్నాయని, ఏడు ప్రాజెక్టుల అమలు ప్రారంభ దశలో ఉందని తెలిపారు. కంపెనీల వారిగా పురోగతిని మంత్రి శ్రీధర్ బాబుతో సీఎం చర్చించారు. ఈ నెల 16 నుంచి 19 వరకు సింగపూర్, 20 నుంచి 22 వరకు ముఖ్యమంత్రి దావోస్ లో పర్యటించనున్నారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రి శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ఈ పర్యటనలో ఉంటారు. సింగపూర్ లో స్కిల్ యూనివర్సిటీతో ఒప్పందాలతో పాటు ఇతర పెట్టుబడులకు పలు సంస్థల తో సంప్రదింపులు జరుపుతారు. దావోస్ లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొంటారు. ఈ ఆరు రోజుల పర్యటనకు సంబంధించిన షెడ్యూలుతో పాటు, అక్కడ జరిగే సదస్సులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశాల ప్రణాళికను అధికారులు సీఎంకు వివరించారు.



# సిరిసంపదలతో తులతూగాలి

## ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

## బీఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్దార్థ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు బీఆర్ఎస్ యువనేత, ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మకరరాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణం పుణ్యకాలమని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజల జీవితాల్లో సంక్రాంతి సుఖ సంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలని కోరారు. సంక్రాంతి పండగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని నల్లమోతు సిద్దార్థ ఆకాంక్షించారు.



# నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

## నకిరేకల్ ఎమ్మెల్యేవేముల వీరేశం

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



మకర సంక్రాంతి సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు నకిరేకల్ ఎమ్మెల్యేవేముల వీరేశం శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువారికి ప్రత్యేకమైన ఈ సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.పాడి పంటలతో విరాజిల్లే పల్లె సీమలు మరింత కళకళలాడాలని, ఆధునికతను సంతరించుకున్నా మరచిపోని మన సాంప్రదాయాలను ఒడిసిపట్టాలని ఆకాంక్షించారు.సూర్యుడు మకరరాశిలో ప్రవేశించే వేళ శాస్త్రోక్తంగా అన్ని విధాలా విశిష్టత ఉందని%ా% అందుకే మన పెద్దలు చెప్పిన సంప్రదాయాలను పాటిస్తూ సంక్రాంతిని మరింత ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటూ మరొక్కమారు అందరికి శుభాకాంక్షలు తెలుపుతున్నాను అని అన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# ఆట



# యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ కెప్టెన్‌గా అవకాశం?

**అక్షిత ప్రతినిధి :**

భవిష్యత్తులో టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ బాధ్యతలు తీసుకుంటాడా? అంటే సోషల్ మీడియా వేదికగా అవుననే సమాధానం వినిపిస్తోంది. ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా దారుణంగా విఫలవడంతో జట్టును పూర్తిగా ప్రక్షాళన చేయాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. ముఖ్యంగా సీనియర్ క్రికెటర్లకు వీడ్కోలు పలికి యువ ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వాలని అభిమానులు, మాజీ క్రికెటర్లు సూచిస్తున్నారు.

కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా రిటైర్మెంట్ ప్రకటిస్తారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రోహిత్ శర్మ అయితే ఆసీస్ పర్యటనలోనే రిటైర్మెంట్ ప్రకటిస్తాడని కూడా ప్రచారం జరిగింది. కానీ ఆ వార్తలను అతను ఖండించాడు. అయితే ఆదివారం ఆసీస్ పర్యటనపై బీసీసీఐ నిర్వహించిన సమీక్ష సమావేశానికి రోహిత్ శర్మ హాజరయ్యాడు. మరికొంత కాలం టెస్ట్‌ల్లో కెప్టెన్‌గా కొనసాగుతానని, ఆలోపు కొత్త కెప్టెన్ ఎంపికపై కసరత్తు చేయాలని సూచించినట్లు వార్తలు వచ్చాయి. టీమిండియాకు మరో 6 నెలల పాటు టెస్ట్ సిరీస్‌లు లేవు. ఫిబ్రవరిలో ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుండగా.. అనంతరం ఐపీఎల్ ప్రారంభం కానుంది. జూన్‌లో టీమిండియా ఐదు టెస్ట్‌ల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ సిరీస్‌లో రోహిత్ శర్మనే కెప్టెన్‌గా కొనసాగుతాడనిపిస్తోంది. రోహిత్ వారసుడిగా



బుమ్రాకు సారథ్య బాధ్యతలు కట్టబెట్టడంపై ఏకాభిప్రాయం కుదరట్లేదని తెలుస్తోంది. బుమ్రా తరుచూ ఫిట్‌నెస్ సమస్యలతో బాధపడుతుండటంతో అతని కెరీర్ ఎంత కాలం పొడిగించుకోగలడన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఈ క్రమంలోనే భవిష్యత్తు సారథి ఎవరా? అనేది కూడా ఈ సమావేశంలో బీసీసీఐ చర్చించినట్లు తెలుస్తోంది. బుమ్రాకు కెప్టెన్సీ ఇస్తే వర్క్ లోడ్ ఎక్కువవుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే సెలెక్షన్ కమిటీ రిషభ్ పంత్ పేరును ఫ్యూచర్ కెప్టెన్‌గా ప్రతిపాదించిందని సమాచారం. అయితే గంభీర్ అనూహ్యంగా యశస్వి జైస్వాల్ పేరు ప్రతిపాదించాడట. ఇప్పటి వరకు అయితే ఈ విషయంలో ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. గంభీర్ సూచనలను సెలెక్షన్ కమిటీ పట్టించుకుంటుందా? లేదా? అనేది కాలమే నిర్ణయించాలి. యశస్వి జైస్వాల్ ఓపెనర్‌గా టెస్ట్‌ల్లో అదరగొడుతున్నాడు.

# బుమ్రా, శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్‌కు విశ్రాంతి

## ఫేసర్ మహ్మద్ షమీకి జట్టులో చోటు

## ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌కు భారత్ జట్టు ప్రకటన

**అక్షిత ప్రతినిధి :**

ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌కు ప్రకటించిన భారత జట్టులో ఫేసర్ మహ్మద్ షమీ చోటు దక్కించుకున్నాడు. ఇంగ్లాండ్‌తో ఈ నెల 22 నుంచి జరగనున్న ఐదు టీ20ల సిరీస్‌కు భారత్ జట్టును బీసీసీఐ శనివారం రాత్రి ప్రకటించింది. 2023 నవంబర్‌లో వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌లో కుడి కాలు మడమకు గాయం కారణంగా షమి జట్టుకు దూరమయ్యాడు. 14 మాసాల విరామం తర్వాత ఇప్పుడు షమి జట్టులోకి రీఎంట్రీ ఇవ్వడం విశేషం. నితీష్ కుమార్ రెడ్డి, ధ్రువ్ జురెల్‌కు కూడా జట్టులో చోటు కల్పించారు. భారత జట్టుకు సూర్య కుమార్ యాదవ్ సారథ్యంవహించనున్నాడు. అక్షర్ పటేట్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించారు. ముందుగా ఊహించినట్లుగానే స్టార్ పేసర్లు జస్‌ప్రీత్ బుమ్రా, సిరాజ్‌కు విశ్రాంతి కల్పించారు. అలాగే రిషభ్ పంత్, యశస్వి జైశ్వాల్, శుభ్‌మన్ గిల్‌కు కూడా విశ్రాంతి కల్పించారు. అజిత్ అగార్కర్ నేతృత్వంలో ముంబైలోని స్టార్ హొటల్‌లో జరిగిన బీసీసీఐ సెలక్షన్ కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఇంగ్లండ్ %-% భారత్ మధ్య టీ20 సిరీస్‌లో తొలి మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డన్ మైదానంలో జనవరి 22న జరగనుంది. ఐదు టీ20 మ్యాచ్‌ల సిరీస్ పూర్తయిన తర్వాత భారత్ %-% ఇంగ్లండ్ జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరగనుంది. ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ ముగిసిన వారంలోజుల్లోనే కీలకమైన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది.

టీమిండియా: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), సంజూ శాంసన్ (వికెట్ కీపర్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, రింకూ సింగ్, నితీశ్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్(వైస్ కెప్టెన్), హర్షిత్ రాణా, అర్షదీప్ సింగ్, మహ్మద్ షమీ, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, వాషింగ్టన్ సుందర్, ధ్రువ్ జురెల్(వికెట్ కీపర్).

# 8 ఏళ్ల తర్వాత టీమిండియాలోకి రీఎంట్రీ?

**అక్షిత ప్రతినిధి :**

దేశవాళీ టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో ఆడుతున్న పలువురు స్టార్ ప్లేయర్లు త్వరలో ఇంగ్లండ్‌తో జరిగే టీ20 సిరీస్‌లోనూ తమదైన ముద్ర వేయనున్నారు. అయితే, ఈ టోర్నమెంట్‌లో వరుసగా నాలుగు సెంచరీలతో సహా మొత్తం 5 సెంచరీలు చేసిన ఆటగాడు కూడా ఉన్నాడు. అయినప్పటికీ అతనికి టీమిండియాలో అవకాశం లభించలేదు. ఈ ఆటగాడి పేరు కరుణ్ నాయర్. వన్డే, టీ-20 జట్టులో అతను చోటు దక్కించుకోలేకపోయాడు. అయితే, అతనికి అర్హమైన భారత టెస్ట్ జట్టులో అతను ఖచ్చితంగా అవకాశం పొందాలని నమ్ముతున్నాడు. విజయ్ హజారే ట్రోఫీలో నిలకడగా రికార్డు బద్దలు కొట్టిన తర్వాత, నాయర్ బీసీసీఐ, టీమిండియా తలుపులు తట్టాడు. కరుణ్ నాయర్ టీమిండియా తరపున ఆడాడు. అతను చివరిసారిగా 2017లో టీమిండియా తరపున ఆడాడు. అయితే, ఇప్పుడు టెస్ట్ క్రికెట్‌లో టీమిండియా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఇలాంటి తరుణంలో, జట్టుకు కరుణ్ నాయర్ లాంటి బ్యాట్స్‌మెన్ అవసరం. ఇటీవల ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లపై టీమిండియా ప్రదర్శన చాలా అవమానకరంగా ఉంది. జట్టు బ్యాటింగ్‌లో డెప్త్ ఉన్నప్పటికీ.. బ్యాట్స్‌మెన్ ఫ్లాప్ అయ్యారు. రోహిత్, విరాట్ లాంటి పెద్ద దిగ్గజాలు కూడా పరుగులు చేయలేదు. ఇలాంటి తరుణంలో దేశవాళీ క్రికెట్‌లో సెంచరీల మీద సెంచరీ చేస్తున్న కరుణ్ టీమ్ ఇండియాకు ఊరట కలిగించవచ్చు. అయితే, అతని అదృష్టానికి సెలక్టర్ల మద్దతు కావాల్సి ఉంటుంది. నాయర్ టీమిండియాకు తిరిగి రావాలని తహతహలాడుతున్నాడు. డిసెంబర్ 2022లో, అతను సోషల్ మీడియాలో 'డియర్ క్రికెట్, నాకు మరో అవకాశం ఇవ్వండి' అంటూ ఒక పోస్ట్‌లో రాసుకొచ్చాడు విజయ్ హజారే ట్రోఫీలో కరుణ్ నాయర్ తన బ్యాట్‌తో విధ్వంసం సృష్టించాడు. వన్డే ఫార్మాట్‌లో జరుగుతున్న ఈ దేశవాళీ టోర్నీలో కరుణ్ నిన్న (జనవరి 12) మరో సెంచరీ (122 పరుగులు) సాధించాడు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు వరుసగా 4 సెంచరీలతో కలిపి మొత్తం 5 సెంచరీలు సాధించాడు. అంతకుముందు, అతను జనవరి 3న యూపీపై 112, డిసెంబర్ 31న తమిళనాడుపై 111, డిసెంబర్ 28న చండీగఢ్‌పై 163, డిసెంబర్ 26న ఛత్తీస్‌గఢ్‌పై 44 నాటౌట్, జమ్మూ %ఒ% కాశ్మీర్‌పై 112 పరుగుల అజేయ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. టెస్టు క్రికెట్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లాంటి దిగ్గజాలు కూడా చేయలేని ఫీట్ కరుణ్ నాయర్ సాధించాడు. నాయర్ తన కెరీర్‌లో 6 టెస్టులు ఆడాడు. అతను చివరిసారిగా 2017లో టీమిండియా తరపున మైదానంలోకి వచ్చాడు. ఇంగ్లండ్‌పై ట్రిపుల్ సెంచరీ చేయడం ద్వారా కరుణ్ వెలుగులోకి వచ్చాడు. 2016లో చెన్నైలో జరిగిన టెస్టులో ఇంగ్లండ్ బౌలర్లపై తుఫాన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. కరుణ్ 381 బంతుల్లో అజేయంగా 303 పరుగులు చేశాడు. ఇందులో 32 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి. కరుణ్‌కి ఇది మూడో టెస్టు. అయినప్పటికీ, అతని టెస్ట్ కెరీర్ 6 మ్యాచ్‌లకే పరిమితమైంది.

# త్రైమాసిక ఫలితాలపై ఆధారం..మార్కెట్ పల్స్

**అక్షిత ప్రతినిధి :**

దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. కొత్త ఏడాదిలో మదుపరులు పెట్టుబడుల ఉపసంహరణలకే పెద్దపీట వేస్తున్నారు. ఇటీవలి ఒడిదొడుకులు దీనికి రుజువు. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,844.20 పాయింట్లు లేదా 2.32 శాతం క్షీణించి 77,378.91 వద్ద నిలిచింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 573.25 పాయింట్లు లేదా 2.38 శాతం పతనమై 23,431.50 దగ్గర స్థిరపడింది. దీంతో ఈ వారం కూడా ట్రేడింగ్‌లో ఒడిదొడుకులకు ఆస్కారముందని మెజారిటీ నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) మూడో త్రైమాసికానికి (అక్టోబర్-డిసెంబర్)గాను ఆయా సంస్థలు ప్రకటించే ఆర్థిక ఫలితాలు మార్కెట్లను నడిపిస్తాయన్న అభిప్రాయాలూ ఉన్నాయి. ఇక డాలర్‌తో పోల్చితే అంతకంతకూ పడిపోతున్న రూపాయి మారకం విలువ.. మార్కెట్ లాభాలను ఆవిరిచేస్తున్నది. దీంతో రూపీ పెరిగితే మార్కెట్లకు కలిసిరానున్నది. అలాగే గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, విదేశీ మదుపరుల పెట్టుబడులు, ముడి చమురు ధరలు, అంతర్జాతీయ పరిణామాలూ ముఖ్యమే. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 23,100 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 22,800 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 23,800-24,100 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

## గమనిక..

స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదొడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.




www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# బిజినెస్..

## ట్యాక్స్‌పేయర్స్‌కు రిబేటు కిక్కు

### ఐటీఆర్-2, 3 ఫారాల్లో

### క్లెయిమ్‌కు అవకాశం

**అక్షిత ప్రతినిధి :**

గత ఆర్థిక సంవత్సరానికి (2023-24)గాను సెక్షన్ 87ఏ రిబేటు కోసం అర్హులైన పన్ను చెల్లింపుదారులకు శుభవార్త. అప్‌డేట్ చేసిన ఆదాయ పన్ను రిటర్న్ (ఐటీఆర్) ఫారాలు.. ఐటీఆర్-2, ఐటీఆర్-3ల్లో ఆ రిబేటును క్లెయిమ్ చేసుకునేందుకు వారికి ఆదాయ పన్ను శాఖ అనుమతిచ్చింది. సెక్షన్ 87ఏ రిబేటును క్లెయిమ్ చేసుకునేందుకున్న గడువును పొడిగించి సవరించిన లేదా ఆలస్యంగా ఐటీఆర్‌లను దాఖలుచేసేవారికి ప్రయోజనం చేకూర్చాలన్న బాంబే హైకోర్టు ఆదేశాల మేరకే ఐటీ శాఖ ఈ నిర్ణయం తీసుకున్నదని చెప్తున్నారు.

### ఏమిటీ 87ఏ కింద రిబేటు?

సెక్షన్ 87ఏ కింద వచ్చే రిబేటు.. పన్ను చెల్లింపుదారులకు ఐటీ భారాన్ని తగ్గిస్తుంది. పాత పన్ను విధానంలో మొత్తం వార్షిక ఆదాయం రూ.5 లక్షలలోపున్నా, కొత్త పన్ను విధానంలో రూ.7 లక్షలలోపున్నా ఈ రిబేటును క్లెయిమ్ చేసుకోవచ్చు. దీనివల్ల ఆదాయ పన్ను 'నిల్'కు మారుతుంది. అయితే గత ఏడాది జూలై 5 నుంచి రకరకాల ఆదాయాలకు సంబంధించి ఈ రిబేటు విషయంలో సాంకేతిక సమస్యల్ని ట్యాక్స్‌పేయర్స్ ఎదుర్కొంటున్నారు. ఐటీ శాఖ నిర్ణయంతో అందులో కొంత స్పష్టత వచ్చినెట్టైంది.



## హామీలు అమలు చేసే వరకు పోరాడుతాం : మాజీ మంత్రి జోగురామన్న

**ఆదిలాబాద్, అక్షిత ప్రతినిధి :**

కేవలం అధికారంలోకి రావటానికే మాత్రమే హామీలు గుప్పించి ఇప్పుడు హామీలు అమలు చేయడం లేదని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసేంత వరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తూనే ఉంటామని తెలిపారు. సోమవారం రైతు భరోసా కింద రూ.15000 అందజేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లో ఆందోళన చేపట్టారు. మాజీ మంత్రి జోగురామన్న ఆధ్వర్యంలో అదిలాబాద్ బస్టాండ్ ముందు బైఠాయించి నిరసన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన మాట తప్పి మోసం చేసిందని జోగు రామన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాడుతామన్నారు. కాగా, పోలీసులు శాంతియుతంగా నిరసన చేపడుతున్న జోగు రామన్న అడ్డుకున్నారు.

## వివాదరహితుడు, అతి సౌమ్యుడు మందా జగన్నాథం

### మంద జగన్నాథానికి నివాళులర్పించిన మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

వివాదరహితుడు, అతి సౌమ్యుడు మాజీ ఎంపీ, సీనియర్ రాజకీయ నాయకుడు మంద జగన్నాథం అని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. మంద జగన్నాథ: పార్థివ దేహానికి కేటీఆర్ నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ మందా జగన్నాథం ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. జగన్నాథం మరణంతో తెలంగాణ ఒక సీనియర్ రాజకీయవేత్తను కోల్పోయింది. ఆయన పాలమూరు జిల్లా రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. నాలుగు సార్లు ఎంపీగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. వివాదరహితుడు, సౌమ్యుడైన మందా జగన్నాథం.. తెలంగాణ మేలు కోరుకున్న వ్యక్తి. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధి కాంక్షించిన వ్యక్తి జగన్నాథం అని కేటీఆర్ కొనియాడారు. గత కొంతకాలంగా మధుమేహం, రక్తపోటు, గుండె, మూత్రపిండాల సమస్యలతో జగన్నాథం బాధపడుతున్నారు. గత నెల 22న ఊపిరితిత్తుల సమస్య రావడంతో కుటుంబసభ్యులు నిమ్స్‌లో చేర్చారు. రోజురోజుకూ పరిస్థితి విషమించడంతో ఆయనను ఆర్ఐసీయూలో వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించారు. ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా గుండెపోటు రాగా, వెంటనే అత్యవసర వైద్య చికిత్స అందించినా ఫలితం దక్కలేదు. రాత్రి 7.40గంటలకు మృతి చెందినట్టు నిమ్స్ వైద్యులు బులెటిన్ విడుదల చేశారు.

## భర్తను చంపిన ఇద్దరు భార్యలు

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

భర్తను ఇద్దరు భార్యలు కలిసి ఘోరంగా హత్య చేసిన సంఘటన చివ్వెంల మండలం గుర్రంతండాలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం గుర్రంతండాకు చెందిన ఓ వ్యక్తికి ఇద్దరు భార్యలు ఉన్నారు. ఇక భర్తపై కక్ష పెంచుకున్న భార్యలు.. అతన్ని అంతమొందించాలని నిర్ణయించుకున్నారు. దీంతో గుట్టుచప్పుడు కాకుండా ఆదివారం అర్ధారత్రి రోకలి బండతో కొట్టిచంపారు. ఈ ఘటనపై స్థానికులు పోలీసులను అప్రమత్తం చేశారు. పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. భర్తను చంపిన ఇద్దరు భార్యలను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రాష్ట్ర ప్రజలందరికీ కవిత భోగీ పండుగ శుభాకాంక్షలు



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత భోగీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కేబీఆర్ పార్క్ వద్ద తెలంగాణ సంస్కృతి ఆధ్వర్యంలో వైభవంగా భోగి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్సీ కవిత ముఖ్య అతిథిగా హాజరై భోగి మంటలను వెలిగించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు వచ్చారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. హైదరాబాద్ నడిబొడ్డున పల్లె వాతావరణం సృష్టించి భోగి వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. భోగి అంటేనే ప్రతికూలతను వదిలిపెట్టి నూతన ఉత్సాహంతో ముందుకు వెళ్లాలి. మన సంస్కృతిని ముందు తరాలకు అందించేందుకు పండుగలే వారధి అని కవిత పేర్కొన్నారు.

## జగన్ సంక్రాంతి శుభాకాంక్షలు

**అమరావతి,**

ఈ పండుగ అందరి కుటుంబాల్లో భోగభాగ్యాలు నింపాలి' అని వైసిపి అధినేత వైఎస్.జగన్ ఆకాంక్షించారు. నేడు భోగి పండుగను పురస్కరించుకొని ? వైఎస్.జగన్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. తెలుగు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ అందరి కుటుంబాల్లో భోగ భాగ్యాలు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. 'తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి. ఈ పండుగ అందరి కుటుంబాల్లో భోగ భాగ్యాలు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు ' అని చెప్పారు.

# లాస్ ఏంజిల్స్‌లో అదుపులోకి రాని కార్చిచ్చు

### ఇప్పటి వరకు 24మంది దుర్మరణం
### న్యూ ఇయర్ వేడుకల బాణాసంచా కొంపముంచింది
### పలు కోణాల్లో దర్యాప్తు ముమ్మరం

**లాస్‌ఏంజిల్స్, అక్షిత ప్రతినిధి :**

అమెరికాలోని లాస్ ఏంజెల్స్‌లో కార్చిచ్చు వ్యాప్తి కొనసాగుతోంది. వేగంగా వీస్తున్న గాలులతో మంటలు కొత్త ప్రాంతాలకు వ్యాపిస్తున్నాయి. దీంతో వేలాది ఇండ్లు కాలి బూడిదవుతున్నాయి. లక్షల కోట్ల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లుతోంది. ప్రాణనష్టం సైతం క్రమంగా పెరుగుతోంది. ఇప్పటి వరకూ అందిన సమాచారం ప్రకారం.. కార్చిచ్చులో మరణించిన వారి సంఖ్య 24కు పెరిగింది. మరణించిన వారిలో అత్యధికంగా ఏటోన్ ÷ర్‌లోనే 16 మంది కాగా, పాలిసేడ్స్‌లో 8 మంది ఉన్నారు. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఇక ఈ అగ్ని ప్రమాదాల్లో సుమారుగా 16 మంది తప్పిపోయినట్లు స్థానిక మీడియా నివేదించింది. మంటల ధాటికి ఇప్పటి వరకూ 12,000 నిర్మాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. అంతేకాదు, పాలిసేడ్స్‌లో 23,707, ఏటోన్‌లో 14,117ఎకరాలు, కెన్నెత్‌లో 1,052, ముర్సెట్‌లో 779 ఎకరాలు దగ్ధమైనట్లు పేర్కొంది. మంటలను ఆర్పేందుకు కాలిఫోర్నియాతో పాటు అమెరికాలోని తొమ్మిది నగరాలు, మెక్సికోకు చెందిన అగ్నిమాపక బృందాలు పని చేస్తున్నాయి. కాగా, లాస్ ఏంజెల్స్‌లో నివసించే హాలీవుడ్ నటులు వారికి కేటాయించిన నీటి కంటే ఎక్కువ వినియోగించుకున్నారని, దీంతో ఇప్పుడు మంటలు ఆర్పేందుకు నీటి కొరత ఏర్పడిందని మర్శలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా చరిత్రలోనే ఇది అత్యంత వినాశకరమైన ప్రకృతి వైపరీత్యమని కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసోమ్ అన్నారు. కార్చిచ్చు కొత్త ప్రాంతాలకు వ్యాపిస్తుండటం ఆందోళన కలిగిస్తున్నది. ప్రస్తుతం పాలిసేడ్స్ అగ్ని బ్రెంట్‌వుడ్ వైపు మళ్లింది. ఈ ప్రాంతంలో అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌తో పాటు పలువురు క్రీడాకారులు, నటీనటుల ఇండ్లు ఉన్నాయి. దీంతో ఉపాధ్యక్షురాలి హోదాలో చేయాల్సిన తన చివరి విదేశీ పర్యటనను కమలా హారిస్ రద్దు చేసుకున్నారు. మరోవైపు అమెరికాలోని టెక్సాస్, ఓక్లహోమా, మరికొన్ని రాష్ట్రాలను మంచు తుఫాను అతలాకుతలం చేస్తున్నది.లాస్ ఏంజెలెస్‌లోని కార్చిచ్చుల వ్యాప్తి కొనసాగుతూనే ఉంది. కొన్ని చిన్న మంటలను అదుపు చేసినా.. పాలిసేడ్స్, ఏటోన్ ప్రాంతాల్లో వ్యాపించిన మంటలను మాత్రం పూర్తిస్థాయిలో అదుపు చేయలేకపోతున్నారు. మరోవైపు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కాల్చిన బాణాసంచాతోనే ఇది మొదలైనట్లు అనుమానిస్తున్నారు. ఇప్పటివరకు ఈ అగ్ని ప్రమాదాల్లో మరణించిన వారి సంఖ్య 24కు చేరింది. అత్యధికంగా ఏటోన్ ఫైర్‌లోనే 16 మంది ప్రాణాలు కోల్పోగా.. పాలిసేడ్స్‌లో 8 మంది మరణించారు. ఈ సంఖ్య మరింత పెరగవచ్చని అధికారులు చెబుతున్నారు. అగ్నికీలల వ్యాప్తిని నెమ్మదింపజేయడానికి కొన్ని రసాయనాలు కలిపిన ఫోస్ చెక్ అనే మిశ్రమాన్ని దాదాపు 9 విమానాలు, 20 హెలికాప్టర్ల సాయంతో నగరంపై వెదజల్లుతున్నారు. పింక్ రంగులో ఉన్న ఆ పదార్థం అక్కడి నిర్మాణాలు, మొక్కలపైనా అవి పడి అగ్నికీలల వ్యాప్తిని నెమ్మదింపజేస్తుంది. దీనిలోని అమ్మోనియం పాలీపాస్ఫేట్ అంతవేగంగా ఆవిరి కాదు. దేనిమీదైనా పడితే సుదీర్ఘకాలం ఉండిపోతుంది. ఇది వృక్షాలపై పడి.. అగ్నికి ఆక్సిజన్ అందకుండా చేయడంతో అవి వేగంగా వ్యాపించలేవు. లాస్ ఏంజెలెస్‌లో అతిపెద్దదైన పాలిసేడ్స్ ఫైర్ కారణం న్యూఇయర్ వేడుకలని అనుమానిస్తున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా కాల్చిన టపాసులతో అంటుకొని అక్కడ అగ్నిప్రమాదం జరిగింది. దానిని ఆర్పినా.. మిగిలిన నిప్పునకు బలమైన గాలులు తోడు కావడంతో కార్చిచ్చు రాజుకొన్నట్లు అనుమానిస్తున్నారని వాషింగ్టన్ పోస్టు కథనంలో పేర్కొంది. ఉపగ్రహ చిత్రాలు, రేడియో కమ్యూనికేషన్లు, స్థానికులను ఇంటర్వ్యూ చేసిన అనంతరం పాలిసేడ్స్ ఫైర్ అక్కడే మొదలైందని ఆ పత్రిక చెబుతోంది. సంపన్న ప్రాంతమైన పాలిసేడ్స్ సహా ఇతర ప్రాంతాల్లో విలువైన వస్తువులను వదిలేసి చాలా ఇళ్లు ఖాళీ చేశారు. దొంగలకు అవే లక్ష్యంగా మారుతున్నాయి. ఇప్పటివరకు 29 మంది దొంగలను అరెస్టు చేసినట్లు లాస్ ఏంజెలెస్ కౌంటీ షరీఫ్ రాబర్ట్ లూనా వెల్లడించారు. వీరిలో ఒకరు ఏకంగా అగ్నిమాపక సిబ్బంది దుస్తుల్లో అక్కడ సంచరిస్తున్నట్లు గుర్తించారు. ప్రస్తుతం ఖాళీ ఇళ్లను కాపాడేందుకు 400 మంది నేషనల్ గార్డ్సను ఇక్కడ మోహరించారు. ఇక ఇటీవల కెన్నెత్ ÷ర్‌ను అంటించినట్లు అనుమానిస్తున్న వ్యక్తి మెక్సికో నుంచి వచ్చిన అక్రమ వలసదారుడిగా గుర్తించారు. అతడి నుంచి బ్లోటార్చ్‌ను కూడా స్వాధీనం చేసుకొన్నట్లు అధికారులు పేర్కొన్నారు. లాస్ ఏంజెలెస్‌లో ప్రైవేటు డ్రోన్లు అగ్నిమాపక విమానాలకు ప్రాణాంతకంగా మారాయి. తాజాగా ఓ డ్రోన్ సూపర్ స్కూపర్‌ను ఢీకొంది. ఈ ఘటనలో విమానం దెబ్బతింది. అసలే వనరులు చాలక లాస్ ఏంజెలెస్ ఇబ్బందిపడుతున్న వేళ ఈ డ్రోన్లు తలనొప్పిగా మారాయి. తాజాగా ఆ డ్రోన్ ఆపరేటర్ కోసం ఎఫ్‌బీఐ గాలింపు మొదలుపెట్టింది.

# సొంతూరు సంక్రాంతి వేడుకల్లో బాబు కుటుంబం

### ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు



**చిత్తూరు, అక్షిత ప్రతినిధి :**

చిత్తూరు జిల్లా నారావారిపల్లెలోని సంక్రాంతి వేడుకల్లో సీఎం చంద్రబాబు కుటుంబం సందడి చేస్తోంది. గ్రామంలోని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ అందమైన రంగవల్లులను ముఖ్యమంత్రి చంద్రబాబు, భువనేశ్వరి బ్రాహ్మణి లు కలిసి పరిశీలించారు. ఈ ముగ్గుల పోటీల్లో 126 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ అందరికీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పోటీల్లో భాగంగా రంగవల్లులు తీర్చిదిద్దిన వారందరికీ రూ.10,116 చొప్పున కానుక ఇస్తున్నట్లు తెలిపారు. అందరికీ సుఖ సంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. పిల్లలకు నిర్వహించిన వివిధ రకాల పోటీలను చంద్రబాబు చూసి ఆనందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలందరికి భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. 'పవిత్రమైన ఈ భోగి పండుగ మీకు, మీ కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని, పాత బాధలు పోయి సానుకూల దృక్పథంతో జీవితంలో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. భోగి మంటలతో మీ సమస్యలన్నీ తీరిపోయి మీకు భోగ భాగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తున్నాను. మీ ఆశలు, ఆశయాలూ తీర్చడానికి ప్రజాప్రతినిధులుగా మేం అన్ని వేళలా మీతోనే ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను. మీ అందరికి భోగి పండుగ శుభాకాంక్షలు.' అంటూ పోస్ట్ లో పేర్కొన్నారు.

## భోగి వేడుకల్లో మంత్రి కందుల దుర్గేశ్

**ఏలూరు,అక్షిత ప్రతినిధి :**

తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి సందర్భంగా పండుగను సాంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. సోమవారం మండలంలోని వద్లూరు గ్రామంలో నిర్వహిస్తున్న భోగిమంటల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి, మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఇది తొలి సంక్రాంతి పండుగ అన్నారు. గత ఐదు సంవత్సరాల పాలనా కాలంలో జరిగిన చెడును మొత్తం కూటమి ప్రభుత్వం భోగిమంటల్లో వేసి, తగలబెడుతుందన్నారు. అనంతరం చిన్నారులకు ఆయన భోగి పళ్ళు పోసి, దీవించారు. ఈ సందర్భంగా ఓ బాలుడు మంత్రి చేతికి కోడిపుంజు అందించగా ఆయన పట్టుకుని, తొలిసారి పందెం కోడిని పట్టుకుంటున్నట్లు చెప్పారు. అనంతరం కే సావరంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైన ముత్యాలమ్మ జాతర మహోత్సవంలో భాగంగా అమ్మవారిని దర్శించుకుని, భక్తులందరికీ ముత్యాలమ్మ ఆయురారోగ్య, ఐశ్వర్యాలిచ్చి కాపాడాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ఆలయ అర్చకులు నిర్వహించిన ప్రత్యేక పూజల అనంతరం, అమ్మవారికి భారీ గజమాల సమర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## కేరళ స్వతంత్ర ఎమ్మెల్యే అన్వర్ రాజీనామా

**తిరువనంతపురం, అక్షిత ప్రతినిధి :**

కేరళలోని నిలంబూర్ నియోజకవర్గానికి చెందిన స్వతంత్ర ఎమ్మెల్యే పి.వి. అన్వర్ రాజీనామా చేశారు. సోమవారం కేరళ స్పీకర్ ఎ.ఎన్.శ్యాంసీర్‌కి తన రాజీనామా లేఖను అందజేశారు. కోల్‌కతా టిఎంసి నేతలతో సమావేశమైన కొద్ది రోజుల అనంతరం అన్వర్ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. కేరళలో పార్టీ కార్యకలాపాలను సమన్వయం చేస్తానని అన్వర్ చెప్పారు. అయితే టిఎంసి సభ్యత్వాన్ని ఆమోదిస్తున్నారా లేదా అనే వివరాలను వెల్లడించకుండా దాటవేశారు. తన అసెంబ్లీ సీటును కోల్పోవడంతో పాటు ఫిరాయింపుల నిరోధక చట్టం కింద చట్టపరమైన చర్యలను తప్పించు కునేందుకు ఈ వివరాలను వెల్లడించకపోవచ్చని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. కేరళ స్టూడెంట్స్ యూనియన్ (కెఎస్‌యు) నేతగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన అన్వర్ కాంగ్రెస్‌లో చేరారు

## పండుగ పూట నీటి కష్టాలు

**హైదరాబాద్,**

నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం నుంచి 24 గంటల పాటు నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. ఈ మేరకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు ఓ ప్రకటనను విడుదల చేసింది. హైదరాబాద్‌కు తాగు నీటిని సరఫరా చేసే మంజీరా ప్రాజెక్ట్ ఫేజ్ -2లో మరమత్తుల కారణంగా నీటి సరఫరా నిలిచిపోనున్నట్లు అధికారులు తెలిపారు. కలబ్‌గూర్ నుంచి హైదర్‌నగర్ వరకు ఉన్న 1500 ఎంఎం డయామీటర్ పంపింగ్ మెయిల్‌లో పలు చోట్ల భారీగా లీకేజ్‌లు ఏర్పడిందని.. దీనివల్ల నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని జలమండలి అధికారులు వెల్లడించారు. లీకేజ్ మరమత్తులు చేపట్టామని.. దీంతో తాత్కాలికంగా నీటి సరఫరా నిలిచిపోనున్నట్లు తెలిపారు. దాదాపు 24 గంటల పాటు.. అంటే ఈరోజు ఉదయం 6 గంటల నుంచి రేపు ఉదయం (జనవరి 14) 6 గంటల వరకు నీటి సరఫరా నిలిచిపోనున్నట్లు వెల్లడించారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# పన్నెండేళ్లైనా తగ్గని క్రేజ్..

తెలుగు, తమిళ ప్రేక్షకుల్లో మంచి ఫ్యాన్ బేస్ ఉన్న యాక్టర్లలో ఒకడు విశాల్ విశాల్ నటించిన సినిమాల్లో ఒకటి మదగజరాజ సుందర్ సీ డైరెక్ట్ చేసిన ఈ మూవీ యాక్షన్ కామెడీ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కింది. 2013 పొంగళ్ కానుకగా జనవరిలోనే ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ చిత్రం పలు కారణాలతో వాయిదా పడుతూ.. 12 ఏండ్ల లాంగ్ గ్యాప్ తర్వాత నేడు థియేటర్లలోకి వచ్చేసింది.సోషల్ మీడియాలో వస్తున్న ట్రెండ్స్ ప్రకారం ఈ చిత్రం మంచి హిట్ టాక్ తెచ్చుకుంది. ప్రేక్షకులు థియేటర్లలో సినిమాను ఎంజాయ్ చేయడమే కాదు.. ఎక్స్‌లో పాజిటివ్ ట్వీట్స్‌తో సినిమాపై మరింత హైప్ వస్తోంది. దశాబ్ధం కాలం తర్వాత సిల్వర్ స్క్రీన్‌పైకి వచ్చినప్పటికీ కామెడీ ప్రేక్షకులను ఇంప్రెస్ చేస్తున్నట్టు కోలీవుడ్ సర్కిల్ సమాచారం.ఈ చిత్రంలో అంజలి, వరలక్ష్మి శరత్‌కుమార్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. సంతానం, సోనూసూద్ కీలక పాత్రల్లో నటించారు. జెమినీ ఫిల్మ్ సర్క్యూట్ తెరకెక్కించిన ఈ మూవీకి మల్టీ టాలెంటెడ్ యాక్టర్ విజయ్ ఆంటోనీ సంగీతం అందించాడు. మరి దశాబ్ధం తర్వాత థియేటర్లలో సూపర్ రెస్పాన్స్ తెచ్చుకుంటూ విశాల్‌కు క్రేజీ ఎలా ఉందో చెప్పకనే చెబుతుంది.

# థమన్ బావ మ్యాజిక్‌కు అభినందనలు..



రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో నందమూరి బాలకృష్ణ కాంపౌండ్ నుంచి వచ్చిన క్రేజీ ప్రాజెక్ట్ వీరసింహారెడ్డి వాస్తవ సంఘటనల నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని గోపీచంద్ మలినేని డైరెక్ట్ చేశాడు. గతేడాది సంక్రాంతి కానుకంగా విడుదలైన బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిన ఈ మూవీ నేటితో సక్సెస్‌ఫుల్‌గా ఏడాది ప్రయాణాన్ని పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా గోపీచంద్ మలినేని ప్రత్యేక సందేశాన్ని ట్వీట్ చేశాడు.మా నటసింహం నందమూరి బాలకృష్ణ నన్ను విశ్వసించడం పట్ల నేను ఎప్పుడూ కృతజ్ఞతుడిని. నాకు మద్దతుగా నిలుస్తూ.. ప్రోత్సహించిన నిర్మాతలు నవీన్ యేర్నేని, రవిశంకర్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. నా అద్భుతమైన టీంకు అభినందనలు.. ప్రత్యేకించి ఈ ప్రయాణానికి మ్యాజిక్ క్రియేట్ చేసిన థమన్ బావకు అంటూ ట్వీట్ చేశాడు ఇప్పుడీ ట్వీట్ నెట్టింట వైరల్ అవుతోంది.

# హనుమాన్ ఓ మాయాజాలం..


తెలుగు ఇండస్ట్రీ నుంచి విడుదలై పాన్ ఇండియా బాక్సాఫీస్‌ను షేక్ చేసింది హనుమాన్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో సూపర్ హీరో ఫిల్మ్‌గా విడుదలైన ఈ చిత్రం ఉత్తరాదిన కూడా అద్భుతమైన వసూళ్లను రాబట్టింది. ఈ మూవీ సక్సెస్‌ఫుల్‌గా ఏడాది పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో ఓ సందేశాన్ని అందరితో పంచుకున్నాడు ప్రశాంత్ వర్మ.హను-మాన్ అందుకున్న అపారమైన ప్రేమ, అభిమానానికి నేను నిజంగా కృతజ్ఞుడను. మన పురాతన ఇతిహాసాలను ఆధునిక సూపర్ హీరోతో జోడించి చూపించిన విజన్‌ను మనం షేర్ చేసుకున్నప్పటి నుండి నేటి వరకు ఏడాది పూర్తయింది. ఈ మాయాజాలాన్ని సృష్టించడంలో తమ మనస్సును పెట్టిన అద్భుతమైన నిర్మాతలు, తారాగణం, సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా.





# ఆఫ్రికన్ తెగల మధ్య 20 రోజులు

మహేశ్‌బాబు కథానాయకుడిగా ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో కె.ఎల్.నారాయణ నిర్మిస్తున్న 'ఎస్ఎస్ఎంబీ 29'(వర్కింగ్ టైటిల్)కి సంబంధించిన పూజా కార్యక్రమాలు ఇటీవల జరిగిన విషయం తెలిసిందే. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ మొదలుకానుంది. అమెజాన్ అడవుల నేపథ్యంలో ట్రజర్ హంట్ కథాంశంతో రూపొందనున్న ఈ సినిమా కోసం మహేశ్‌బాబు పలు యుద్ధ విద్యల్లో శిక్షణ తీసుకుంటున్నారు. రాజమౌళి ఆదేశానుసారం జపాన్‌లో కొన్ని రోజులపాటు ఆయన మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ తీసుకున్నారట. అలాగే ఆఫ్రికాలోని మసాయి-పిగ్మీస్ తెగల మధ్య ఆ ప్రాంతపు యుద్ధ విద్యలపై బేసిక్ స్పెషల్ ట్రైనింగ్ కూడా తీసుకున్నట్టు తెలుస్తున్నది. అంటే ఓ 20రోజుల పాటు మహేష్ ఆఫ్రికన్ తెగల మధ్య గడిపారన్నమాట. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం ఈ నెల ద్వితీయార్ధంలో ఆయన చైనా వెళ్తున్నారట. అక్కడ మార్షల్ ఆర్ట్స్‌కి చెందిన ప్రత్యేక నిపుణుల ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో శిక్షణ తీసుకుంటారని సమాచారం. మొత్తంగా రాజమౌళి సినిమాకోసం మహేష్ చెమటలు కక్కిస్తున్నారని తెలుస్తున్నది.



# గ్రీన్ శారీతో వలపుగాలం వేస్తున్న ప్రగ్యాజైస్వాల్

# అది నా అదృష్టం

పన్నెండేళ్ల క్రితం విశాల్‌తో వరలక్ష్మి శరత్‌కుమార్ నటించిన 'మదగజరాజ' సినిమా సమస్యలన్నింటినీ దాటుకొని ఇన్నాళ్లకు సంక్రాంతి కానుకగా ఆదివారం(రేపు) విడుదల కానుంది. ఈ సందర్భంగా వరలక్ష్మి శరత్‌కుమార్ విలేకరులతో ముచ్చటించింది. ' 'మదగజరాజ' నా రెండో సినిమా. దర్శకుడు సుందర్.సి సెట్‌లో నాకు నటనలో మళకువలు నేర్పేవారు. చాలా సరదాగా షూటింగ్ జరిగింది. ఈ సినిమా విషయంలో విశాల్ కూడా చాలా కష్టపడ్డారు.



# అధికార లాంఛనాలతో మంద జగన్నాథం అంత్యక్రియలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :



నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథం అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జగన్నాథం అంత్యక్రియలకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మందా జగన్నాథం.. నిమ్స్‌లో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి కన్నుమూశారు. ఆయన కొంతకాలంగా మధుమేహం, రక్తపోటు, గుండె, మూత్రపిండాల సమస్యలతో బాధపడుతున్నారు. గత నెల 22న ఊపిరితిత్తుల సమస్య రావడంతో కుటుంబసభ్యులు నిమ్స్‌లో చేర్చారు. రోజురోజుకూ పరిస్థితి విషమించడంతో ఆయనను ఆర్ఐసీయూలో వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించారు. ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా గుండెపోటు రాగా, వెంటనే అత్యవసర వైద్య చికిత్స అందించినా ఫలితం దక్కలేదు. రాత్రి 7.40గంటలకు మృతిచెందినట్టు నిమ్స్ వైద్యులు బులెటిన్ విడుదల చేశారు. మందా జగన్నాథం భౌతికకాయాన్ని నిమ్స్ నుంచి హైదరాబాద్‌లోని చంపాపేట్‌కు తరలించారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు సంతోష్‌నగర్ శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు తెలిపారు జోగుళాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం, ప్రస్తుత ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామంలో పెద్దపుల్లయ్య- మంద సవారమ్మ దంపతులకు 1951 మే 22వ తేదీన మందా జగన్నాథం జన్మించారు. ఆయన తండ్రి నాగార్జునసాగర్‌లోని పైలాన్ కాలనీలో మెకానికల్ విభాగంలో వాచ్‌మెన్‌గా, తల్లి సవారమ్మ హిల్‌కాలనీలో ఆఫీస్ అటెండెంట్‌గా పని చేశారు. విద్యాభ్యాసం అనంతరం వైద్య వృత్తిలో కొనసాగారు. ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ నుంచి పోటీచేసి నాగర్‌కర్నూల్ ఎంపీగా విజయం సాధించారు. పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కూడా కొనసాగారు. తర్వాత కొంతకాలానికి కాంగ్రెస్ పార్టీలో చేరారు. 1996, 1999, 2004, 2009 ఎన్నికల్లో టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి ఎంపీగా పోటీచేసి విజయం సాధించారు. 2014 మలిదశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ అడుగు జాడల్లో నడిచారు.

# గత ఏడాదిలో హతమైన ఉగ్రవాదుల్లో పాకిస్తానీయులే ఎక్కువ : ఆర్మీచీఫ్



న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

గతేడాది హతమైన ఉగ్రవాదుల్లో 60 శాతం మంది పాకిస్తాన్ సంతతికి చెందిన వారేనని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. హింసను ప్రేరేపించేందుకు పాకిస్తాన్ పాత్ర ఏంటో ఈ చర్యతో తెలిసి పోతుందన్నారు. జనవరి 15వ తేదీన ఆర్మీ డే సందర్భంగా ఆర్మీ చీఫ్ జనరల్ సోమవారం మీడియాతో మాట్లాడారు. పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్‌లో హింసను ప్రేరేపిస్తున్నారని తెలిపారు. ఉగ్రవాద చర్యలను నిరోధించేందుకు గతేడాది 15 వేల మంది సైనికులను చేర్చుకుకోవడంతో ఎంతో దోహదపడిందని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో పర్యాటకం అభివృద్ధి చెందుతున్న సమయంలోనే ఉగ్రవాదులు తమ చర్యలను వేగం చేశారు. ఈ ఉగ్రవాదుల్లో 80 శాతం మంది పాకిస్తానీలు ఉన్నారని, గతేడాది 60 శాతం మందిని అంతమొందించామని తెలిపారు. ఇక భారత్, చైనా సైన్యాల మధ్య విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి ప్రయత్నాలు అవసరమని పేర్కొన్నారు. సరిహద్దుల్లో ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. సరిహద్దుల్లో మౌలిక సదుపాయాలు పెంచడం, కెపబిలిటీ డెవలప్‌మెంట్‌పై దృష్టి సారించామని తెలిపారు. చొరబాటు ప్రయత్నాలను అడ్డుకుంటున్నామని ఆర్మీ చీఫ్ స్పష్టం చేశారు.

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో ఇచ్చిమొచ్చినట్లు క్రియేట్

## ప్రముఖుల ఫొటోలను మార్ఫింగ్

## తాజాగా జాన్వీకపూర్, హర్దిక్‌పాండ్యా క్లోజ్‌గా ఉన్నట్లు వైరల్

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సాయంతో కొందరు ఇచ్చిమొచ్చినట్లుగా ప్రముఖుల ఫొటోలను మార్ఫింగ్ చేసి నెట్టింట్లో పోస్టు చేస్తున్నారు. దీంతో దానిని చూసిన నెటిజన్లు అది నిజమోనని ఆరా తీయడం మొదలు పెడుతున్నారు. ఇది ఈ మధ్యకాలంలో బాగా పెరిగింది. ఇందుకు ప్రధాన కారణంగా ఎఐ ఆర్టిఫిషియల్ ఇంకా మరింత అభివృద్ధి చెందటమే కారణంగా.ఈ నేపథ్యంలో క్రికెటర్ హార్దిక్ పాండ్యా, స్టార్ నటి జాన్వీ కపూర్ డేటింగ్‌లో ఉన్నారంటూ సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. అందుకు కారణం ఇద్దరూ చనువుగా ఉన్న ఫొటోలు వైరల్ కావడమే. వీరిద్దరూ కలిసి ఇటీవలే మాల్దీవుల్లో విహరించినట్లు ఆ ఫొటోలను బట్టి తెలుస్తోంది. జాన్వీ-పాండ్యా సముద్ర తీరంలో విహరిస్తూ, సన్నిహితంగా కనిపించారు. ఈ ఫొటోలను చూసిన నెటిజన్లు హార్దిక్ జాన్వీ పీకల్లోతు ప్రేమలో ఉన్నారంటూ మాట్లాడుకోవడం మొదలు పెట్టారు. దీంతో రంగంలోకి దిగిన నేషనల్ మీడియా ఫ్యాక్ట్ చెక్ నిర్వహించగా అసలు విషయం బయటపడింది. ఈ ఫొటోలు నిజం కాదని తేల్చింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో క్రియేట్ చేసినవిగా తేల్చింది. దీంతో వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారంటూ వచ్చిన వార్తలు కేవలం పుకార్లు మాత్రమే అని స్పష్టమైంది. కాగా, హార్దిక్ పాండ్యా ఇటీవలే తన భార్య నటాషా స్టాంకోవిక్‌తో విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం తన దృష్టిమొత్తం కెరీర్‌పైనే పెట్టాడు. ఇక జాన్వీ కపూర్ వరుస బాలీవుడ్ ప్రాజెక్టులతోపాటు టాలీవుడ్ సినిమాలతో బిజీగా మారిపోయింది.



# తెలుగు రాష్ట్రాల్లో భోగి వేడుకలు











## భోగిమంటలు వేసిన మంత్రులు

హైదరాబాద్/విజయవాడ, అక్షిత ప్రతినిధి :

తెలుగు రాష్ట్రాల్లో భోగి వేడుకలు సంబరంగా సాగాయి. వేకువ జామునే భోగిమంటలు వేశారు. ముందర భోగి మంటలు మండుతున్నాయి. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ఆ వీధిలోని వారందరూ తమతమ ఇళ్ళ ముందర భోగి మంటలు వేసి, వాటి చుట్టూ కూర్చుని సంతోషంగా కబుర్లు చెప్పుకుంటూ చలి కాచుకున్నారు. బంధాలను చిక్కపరుస్తాయి. జ్ఞాపకాలను పదిలపరుస్తాయి. భోగము అంటే ఆనందం. భోగము అంటే సంతోషం. బాధలకు స్వస్తి పలికి, ఆనందాలను ఆహ్వానించడమే భోగి పండగ పరమార్థం. అందుకే మనకు భారంగా ఉండే అవసరం లేని, ఉపయోగం లేని వస్తువులను భోగి మంటల్లో పడేస్తాం. ప్రకాశం జిల్లా టంగుటూరు తూర్పునాయుడుపాలెంలోని తన నివాసంలో భోగి వేడుకల్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ భోగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగను కుటుంబ సభ్యులతో ప్రతి ఒక్కరు ఆనందంగా జరుపుకోవాలి. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం పాటు పడుతోందన్నారు. సంక్రాంతి కానుకగా ప్రభుత్వ ఉద్యోగులు, రైతులు, విద్యార్థులు, చిరు వ్యాపారులకు, కాంట్రాక్టర్లు, పోలీసు సిబ్బందికి బకాయిలు రూ.6,700 కోట్లు విడుదల చేశామన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉండాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కార్యాలయంలో సంక్రాంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ దుస్తుల్లో వచ్చిన నాదెండ్ల మనోహర్ కు జనసేన వీరనారిమణులు స్వాగతం పలికారు. స్థానిక జనసేన తెనాలి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి ఉత్సవాల్లో చిన్నారులతో కలసి సోమవారం భోగిమంటలు వెలిగించారు.సంక్రాంతి భోగి పండుగ పురస్కరించుకొని సోమవారం కదిరి పట్టణం హిందూపూర్ రోడ్డు లోని శ్రీలక్ష్మీ నరసింహ నగర్ లోని సుమారు 30 కుటుంబాలు వేకువజామున ఒక చోటికి చేరుకుని భోగి మంటలు వేసి సంక్రాంతి ముగ్గులు వేసి, భోగి మంటను వెలిగించి మహిళలు పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొని నృత్యాలు చేస్తూ పల్లెటూరి సంప్రదాయ వాతావరణంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు.

# యూపీకి కాసులు కురిపించనున్న కుంభమేళా

## దాదాపు రూ.2 లక్షల కోట్లు వచ్చే అవకాశం



ప్రయాగ్‌రాజ్, అక్షిత ప్రతినిధి :

ఉత్తరప్రదేశ్‌లో మహా కుంభమేళా ప్రారంభమైంది. తొలి రోజు ఉదయం గంగా , యమునా, సరస్వతి నదులు కలిసిన త్రివేణి సంగమం వద్ద దాదాపు 50 లక్షల మందికిపైగా భక్తులు పుణ్యస్నానాలు చేశారు. ప్రపంచంలోనే అత్యధిక మంది సమ్మేళనమైన కార్యక్రమంగా ఈ మహా కుంభమేళా రికార్డుల్లోకి ఎక్కనుంది. ఈ కుంభమేళాకు దాదాపుగా 45 కోట్ల మందికిపైగా భక్తులు తరలివస్తారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. ఇది అమెరికా, రష్యా దేశాల జనాభా కంటే కూడా ఎక్కువ కావడం గమనార్హం. కుంభమేళా ప్రతి పన్నెండేళ్లకు ఒకసారి జరుగుతుంది. అయితే ఇప్పుడు జరిగేది మహా కుంభమేళా. ఈ మహా కుంభమేళా 144 ఏళ్లకు ఒకసారి జరుగుతుంది. ఇవాళ ప్రారంభమైన కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. ఈ మహా కుంభమేళా ఉత్తరప్రదేశ్ సర్కారును ఆర్థికంగా ఎంతో బలోపేతం చేయనుంది. ఈ 45 రోజుల మహా కుంభమేళా నిర్వహణ కోసం యూపీ సర్కారు రూ.7 వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. అయితే మహా కుంభమేళాకు రూ.7 వేల కోట్లు ఖర్చు చేస్తే.. యూపీకి ఆదాయం రూపంలో దాదాపు రూ.2 లక్షల కోట్లు వచ్చే అవకాశం ఉన్నదని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఒకవేళ భక్తులు 45 కోట్ల మంది రాకపోయినా 40 కోట్ల మందే వచ్చినా.. ఒక్కో భక్తుడు రూ.5 వేల చొప్పున ఖర్చు చేసినా రాష్ట్రానికి రూ.2 లక్షల కోట్ల ఆదాయం సమకూరే అవకాశం ఉన్నదని వారు చెబుతున్నారు. ఇక భక్తులు రూ.10 వేల చొప్పున ఖర్చు చేస్తే మొత్తం రూ.4 లక్షల కోట్ల ఆదాయం సమకూరినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని తెలిపారు. కాగా 2019లో జరిగిన అర్ధ కుంభమేళా ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1.2 లక్షల కోట్ల ఆదాయం సమకూరినట్లు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ చెప్పారు. ఆ కుంభమేళాకు 24 కోట్ల మంది భక్తులు వచ్చారు. ఐదేళ్ల క్రితం 24 కోట్ల మంది భక్తులు వస్తేనే రూ.1.2 లక్షల కోట్ల ఆదాయం వచ్చినప్పుడు.. ఈసారి 40 కోట్ల మంది కంటే ఎక్కువ భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున రూ.2 లక్షల కోట్ల ఆదాయం రావడం అసాధ్యమేమీ కాదని ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు.

# కుంభమేళాకు హాజరైన ఆపిల్ సహ వ్యవస్థాపకులు దివంగత స్టీవ్ జాబ్స్ భార్య

ప్రయాగ్‌రాజ్, అక్షిత ప్రతినిధి :

ఆపిల్ సహ వ్యవస్థాపకులు దివంగత స్టీవ్ జాబ్స్ భార్య, ప్రపంచంలో అత్యంత ధనవంతురాలైన మహిళల్లో ఒకరైన లారెన్ పావెల్ మహా కుంభమేళాకు హాజరయ్యారు. 40 మంది సభ్యులతో కూడిన బృందంతో ఆమె ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు తరలివచ్చారు. రెండు రోజుల క్రితమే (ఈ నెల 11న) భారత్‌కు చేరుకున్న 61 ఏండ్ల లారెన్.. నిరంజని అఖాడాకు చెందిన ఆచార్య మహామండలేశ్వర్ స్వామి కైలాషానంద శిబిరంలో ఉన్నారు. ఆదివారం సాయంత్రం ప్రయాగ్‌రాజ్‌కు వచ్చిన ఆమెకు శిబిరం వద్ద స్వామీజీలు ఘనంగా స్వాగతం పలికారు. లేత పసుపు వర్ణంలో వస్త్రాలు ధరినంచిన లారెన్.. చేతికి రక్షా సూత్ర, మెడలో రుద్రాక్ష మాల ధరించి ఉన్నారు. ఆమె ఈ నెల 15 వరకు అక్కడే ఉంటారు. అనంతరం నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొనేందుకు అమెరికాకు తిరిగి వెళ్లనున్నారు. ప్రయాగ్‌రాజ్ రావడానికి ముందు వారణాసిలోని కాశి విశ్వనాథ ఆలయాన్ని సందర్శించారు. లారెన్ పావెల్.. ప్రపంచంలోని అత్యంత సంపన్న మహిళల్లో ఒకరు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

## పేటలో గోదా దేవి కళ్యాణం



వార్త 8లో

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
మంగళవారం, 14 జనవరి 2025
పేజీలు : 8

# 4 పథకాలు 45 వేల కోట్లు

## పారదర్శకతకు పట్టం

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ది చేకూర్చాలని ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాల అమలుపై ఖమ్మం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాష్ట్ర మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు.

వార్త 2లో






## ఘనంగా నిమ్మల రామకృష్ణ గౌడ్ జన్మ దిన వేడుకలు..

వార్త 8లో



## ఘనంగా శ్రీశైలంలో చెంచు సంక్రాంతి ఉత్సవాలు

వార్త 8లో

# అలరించిన రంగవల్లులు



## సంక్రాంతి సంబరాలు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంవద్ద ముగ్గుల పోటిలు నిర్వహించారు . పోటీలో గ్రామ మహిళలు, యువతులు ముగ్గులను వేశారు. మహిళలు వేసిన ముగ్గుల ప్రదర్శనకు ముఖ్య అతిథి బత్తుల మాధవి మహిళలు వేసిన ముగ్గులను తిలకించారు. పోటీల్లో పాల్గొన్న వారికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సతీమణి బత్తుల మాధవి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు గాయం రజిత ఉపేందర్రెడ్డి, అప్పనబోయిన వెంకటమ్మ వెంకటయ్య, మాజి సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాసరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు నక్క ఆశాలు, అప్పనబోయిన వెంకటయ్య, కారంపుడి రవి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## ఘనంగా సూర్దేపల్లి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వార్త 8లో

# 4 పథకాలు 45 వేల కోట్లు

## పారదర్శకతకు పట్టం

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ది చేకూర్చాలని ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు.సోమవారం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాల అమలుపై ఖమ్మం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాష్ట్ర మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల నిర్మాణం, మెస్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీల పెంపు, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 10 లక్షల ఆరోగ్య శ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ వంటి అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నా మని, రైతులకు ఇచ్చిన మాట మేరకు 21 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేశామని, సన్న రకం ధాన్యం క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ అందించామని అన్నారు.ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి 4 కొత్త పథకాలను గణతంత్ర దినోత్సవం నుంచి అమలు చేయాలని నిర్ణయించి, ఈ పథకాలకు ప్రభుత్వం దాదాపు 45 వేల కోట్లకు పైగా ఖర్చు చేయబోతుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లకు 22 వేల 500 కోట్లు, రైతు భరోసా 18 వేల కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డుల జారీ కోసం అదనంగా ఖర్చు చేయాల్సి ఉన్న ప్రజలకు ఇచ్చిన హామీ మేర కట్టుబడి అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి పథకంపై సంపూర్ణంగా చర్చించి మార్గదర్శకాలు జారీ చేశామని అన్నారు.రైతు భరోసాకు సంబంధించి వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని, ఉపాధి హామీ జాబ్ కార్డ్ ఉండి భూమి లేని వ్యవసాయ కుటుంబాలు 20 రోజులు ఉపాధి హామీ పని చేసినట్లయితే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు అవుతుందని అన్నారు.ప్రతి పథకానికి లబ్దిదారులను గ్రామ సభ పెట్టి పారదర్శకంగా ఎంపిక చేయాలని అన్నారు. ఇందిరమ్మ కమిటీల సభ్యులను భాగస్వామ్యం చేయాలని ప్రతి గ్రామ సభలో కార్యక్రమం పెట్టి ప్రభుత్వ లక్ష్యాలు తెలియజేయాలని అన్నారు. జిల్లా మంత్రి చే జాబితా ఆమోదింపచేసుకొని మంజూరు ప్రోసిడింగ్స్ అందజేయాలని అన్నారు.ఎంత మంది రైతులకు ఎంత రుణమాఫీ జరిగింది, ఎంత మంది రైతు భరోసా వస్తుంది, బోనస్ వచ్చిన రైతుల వివరాలు తెలియజేస్తు గ్రామాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు.ఖమ్మం జిల్లా ఇంఛార్జి, రాష్ట్ర రోడ్లు భవనల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పలు గ్యారెంటీ పథకాలను అమలు చేశామని అన్నారు. పేద ప్రజలకు అత్యంత చేరువయ్యే రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాలను జనవరి 26 నుంచి అమలు చేయబోతున్నామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు చేరడం ఎంత ముఖ్యమో, అనర్హులకు అందకుండా వృధా కాకుండా చూడడం కూడా చాలా కీలకమని మంత్రి తెలిపారు. భూసేకరణ జరిగిన భూములు రాళ్ల రప్పలు ఉన్న భూములు కాకుండా వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా అందుతుందని అన్నారు. గత పాలకుల హయాంలో రేషన్ కార్డులు అందలేదని, అర్హులందరికీ ప్రస్తుతం రేషన్ కార్డులు అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి దేశంలో ఎక్కడా లేని విధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. రాబోయే 10 రోజులు అధికారులు కష్టపడి గ్రామాలలో తిరిగి అర్హులను ఎంపిక చేయాలని, ఎక్కడ ఎటువంటి పొరపాటు జరగకుండా పకడ్బందీగా కార్యక్రమాల అమలు కావాలని అన్నారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా వచ్చిన వివరాల ప్రకారం రేషన్ కార్డు లేని కుటుంబాల సర్వే చేసి అర్హులను గుర్తించాలని అన్నారు. మండల స్థాయిలో ఎంపీడీవో పట్టణాలలో మున్సిపల్ కమీషనర్ నూతన రేషన్ కార్డుల జారీ పర్యవేక్షించాలని గ్రామ లేదా వార్డు సభల ద్వారా అర్హులైన జాబితాన్ని ఆమోదింప చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వే ద్వారా సొంత భూమి ఉండి ఇండ్లు లేని కుటుంబాల జాబితాను సిద్ధం చేశామని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే సూపర్ చెక్ కార్యక్రమం జనవరి 16 నుంచి జనవరి 19 లోపు పూర్తి చేసి జాబితా గ్రామంలో ప్రదర్శించాలని, జనవరి 20 లోపు అభ్యంతరాల స్వీకటించి, తుది జాబితా ప్రచురించాలని అన్నారు. గ్రామ/ వార్డు సభలను జనవరి 24 లోపు నిర్వహించి ప్రాథమిక క్రమంలో వ్యక్తిగత మంజూరు ఉత్తర్వులు జనవరి 26 నుంచి జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి తుమ్మల నాగేశ్వరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎంపీ మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు హాజరైనారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ ఐటిడిఏ పిఓబి. రాహుల్ ఖమ్మం సీపీ సునీల్ దత్ కొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజు, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ నీరజ ఉమ్మడి జిల్లాల ప్రజాప్రతినిధులు ఉమ్మడి జిల్లాల అధికారులు పాల్గొన్నారు.




## మంత్రుల భోగి పూజలు





**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

భోగి సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలోని రామాలయంలో నిర్వహించిన గోదాదేవి కళ్యాణంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దంపతులు, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెలికాప్టర్ ద్వారా ఎన్జీ కళాశాల మైదానానికి చేరుకోగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వారికి పుష్పగుచ్చాలని ఇచ్చి స్వాగతం పలికారు .నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు .

## వాడ వాడలా ముగ్గుల పోటీలు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణం ఈదులగూడ వాడలో రామాలయం ఆధ్వర్యంలో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆ వాడకు మహిళలు సుమారు 60 మంది ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. ముగ్గుల కార్యక్రమాన్ని కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి, చల్లా నాగమ్మ వెంకన్న, లయన్స్ క్లబ్ సభ్యులు బిఎం.నాయుడు, అంగన్వాడి టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బొందు పార్వతి తదితరులు పర్యవేక్షించారు. న్యాయనిర్ణేతలు విజేతలను ఎంపిక చేశారు. రేపు బహుమతులు ప్రదానం చేయనున్నట్టు తెలిపారు.



# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో మౌలిక వసతులను కల్పిస్తాం





**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాచుపల్లి, నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్ ఇలా సముదాయాల లబ్ధిదారులు కుత్బుల్లాపూర్ సంక్షేమ ప్రదాత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బాచుపల్లి, నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద నెలకొని ఉన్న సమస్యలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్.మాట్లాడుతూ ..కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద అధికారులతో సమావేశాలు నిర్వహించి మౌలిక వసతులను త్వరితగతిన పూర్తిచేసి లబ్ధిదారులు ఇళ్లలోకి చేరుకునే విధంగా సౌకర్యాలు కల్పిస్తున్నామని ఇందులో భాగంగానే ఇప్పటికే బహదూర్ పల్లి, డి.పోచంపల్లి, దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలోని లబ్ధిదారులకు అన్ని వసతులతోపాటు బస్సు సౌకర్యాన్ని కల్పించామని అన్నారు. ఇదేవిధంగా రానున్న రోజుల్లో అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి బాచుపల్లి, నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు మౌలిక వసతుల కల్పనతో పాటు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేటర్ బాలాజీ నాయక్, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు..

# సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన గంగుల



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకటరాజి రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. మండలంలోని ఉన్న రైతులు నిరుపేదలు వ్యవసాయ కూలీ కుటుంబాల్లో ఈ పండుగ కొత్త వెలుగులు తెలుస్తుందన్నారు. ప్రతి సంక్షేమ పథకం అర్హులైన వారందరికీ చేరాలనేది మన ఎమ్మెల్యే వేముల వీరేశం సంకల్పం అని పేర్కొన్నారు. స్వేచ్ఛ సౌభాగ్యాలతో ప్రజలందరూ సంతోషంగా తెలుగు సాంప్రదాయం ఉట్టిపడేలా సంక్రాంతి పండుగ సంబరాలు జరుపుకోవాలని కోరారు.

# మకర సంక్రాంతి శుభాకాంక్షలు

## ప్రియదర్శిని మేడి బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి




**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

మకర సంక్రాంతి సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గం ప్రజలకు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రియదర్శిని మేడి సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. భోగభాగ్యాలతో సిరి సంపదలతో ప్రజలందరూ ఆనందంగా, సుఖంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సంక్రాంతి నియోజకవర్గం ప్రజలలో నూతన కాంతులు తీసుకురావాలని, ఆనందోత్సాహాలతో సంక్రాంతి జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. సంక్రాంతి సందర్భంగా ప్రియదర్శిని మేడి నియోజకవర్గం ప్రజలతోపాటు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# వెయిట్ లిఫ్టింగ్ లో జయశీల్ రికార్డు

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

నల్గొండ జిల్లాకు చెందిన దాసరి జయశీల్ కుమార్ సూర్యాపేట జిల్లా కోదాడలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఓపెన్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్- 2025 పోటీలలో 96 కేజీల విభాగంలో వరుసగా రెండు, మూడు స్థానాలను కైవసం




చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జయశీల్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ఓపెన్ వెయిట్ లిఫ్టింగ్ రాష్ట్రస్థాయి ఛాంపియన్ పోటీల్లో 96 కేజీల విభాగంలో రెండు, మూడో స్థానంలో నిలవడం పట్ల జిల్లాలోని పలువురు అభినందించారు.

# సీసీటీవీ కెమెరాలతో.. మరింత భద్రత

## ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సిసి టీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి..

## టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

మేడ్చల్ నియోజకవర్గం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 23వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ రాసాల వెంకటేశ్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 200 సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ మాజీ ఎమ్మెల్యే



మల్లిపెద్ది సుధీర్ రెడ్డి బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తో కలిసి సీసీ కెమెరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని,నేరాలను కట్టడి చేయవచ్చన్నారు. సీసీటీవీ కెమెరాలతో మరింత భద్రత ఉంటుందని అందుకే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మెన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాపోలు రాములు,డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ మేడిపల్లి ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి మేడిపల్లి డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ బాలస్వామి కార్పొరేటర్లు,కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు...



# స్వామి వివేకానంద జీవితం మరియు బోధనలు మనందరికీ స్ఫూర్తిదాయకం..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

ఆధ్యాత్మిక నాయకుడు,భారతీయ సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేసి సామాజిక,దేశ సర్వతోముఖాభివృద్ధికి గొప్ప మానవతావాది అని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ అన్నారు ఆదివారం రోజు హాబీస్పేట్ డివిజన్,వివేకానంద నగర్ డివిజన్ లో అధ్యక్షులు జితేందర్,డాక్టర్ వంశీ రెడ్డి , ఆకుల లక్ష్మణ్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వామి వివేకానంద 163 వ జయంతి సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం మాట్లాడుతూ స్వామి వివేకానంద గురించి ముఖ్యంగా చెప్పుకోవలసినవి,రామకృష్ణ పరమహంసతో సంబంధం,చికాగో నగరంలో ప్రపంచ మత సదస్సు,రామకృష్ణ మిషన్ స్థాపన,యువతను ఉత్తేజపరిచే ప్రసంగాలు ఇలా ఎన్నో కార్యక్రమాలు తీసుకొచ్చి ప్రసిద్ధిగాంచిన హిందూ యోగిగా పేరు తెచ్చుకున్నాడు.భారతదేశాన్ని జాగృతమే చేయడమే కాకుండా అమెరికా ,ఇంగ్లాండులో యోగా ,వేదాంత శాస్త్రాలను తన ఉపన్యాసాల ద్వారా ,వాదనల ద్వారా పరిచయం చేసిన ఖ్యాతి అతనికి ఉంది .గురువుగారి కోరిక మేరకు అమెరికాకు వెళ్లి అక్కడ హిందూ మత ప్రాముఖ్యత గురించి ఎన్నో ఉపన్యాసాలు చేశాడు భారతదేశాన్ని ప్రేమించి భారతదేశం మళ్ళీ తన ప్రాచీన అవినీతియాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద అతని వాగ్దాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానికం బ్రహ్మరథం పట్టింది ఎంతోమంది అతనికి శిష్యులయ్యారు కావున



నేటి యువత కూడా స్వామి వివేకానంద మార్గంలో నడిచి సమాజానికి ఈ రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని యువతను కోరారు.ఆనాటి భారత ప్రభుత్వం 1984 స్వామి వివేకానంద జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవం గా ప్రకటించింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగులు గౌడ్, కేశవరావు, బుచ్చిరెడ్డి, లక్ష్మణ్, వంశీ రెడ్డి ,సత్యనారాయణ రాజు, అజిత్,మనోహర్ గౌడ్ , రమణయ్య ,శ్రీనివాస్ యాదవ్,గోపాల్ రావు,గణేష్ ముదిరాజ్, శ్రీనివాస చారి, శ్రీనివాస్ ,వేణు, మమత, రవి, జగన్ గౌడ్ ,మాన్యం,కిరణ్ రెడ్డి, సిద్దు, మొదలగు వారు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికి సంక్రాంతి పండగ సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ప్రతీ ఒక్కరు భక్తిశ్రద్ధలతో, కుటుంబ సమేతంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.మన దగ్గర ఉన్నదాన్ని నలుగురితో పంచుకోవడమే అసలైన సంక్రాంతి పండగ పరమార్ధమనిలి గుర్తు చేసిన మంత్రి. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమం, సుపరిపాలన ప్రగతిపథంలో ముందుకు సాగుతున్న తరుణంలో.. ప్రజలంతా స్వేచ్ఛా సౌభాగ్యాలతో సంబురంగా సంక్రాంతిని జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.ఈ సంక్రాంతి పండగ తెలంగాణ బిడ్డల జీవితాల్లో కొత్త వెలుగులను ప్రసాదించాలని ఆకాంక్షించిన మంత్రి. ప్రజాస్వామ్యబద్ధంగా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజాప్రభుత్వానికి దేవుడి ఆశీస్సులు సంపూర్ణంగా ఉండాలని కోరుకుంటున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండల కేంద్రంలోని విజ్ఞాన వర్ధిని హై స్కూల్ కు చెందిన 2004-2005 ఎస్ఎస్సి విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆది వారం మండల కేంద్రంలోని జెపి ఫంక్షన్ హాల్ లో ఉత్సాహ రితంగా నిర్వహించారు. 20 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థిని, విద్యార్థులు ఆత్మీయంగా పలకరించుకుంటూ ఆనంద భాష్పాలతో ఒకరికొకరు యోగక్షేమా లను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో చేసిన అల్లరి, చిలిపి చేష్టలను గుర్తు చేసుకున్నారు. పాఠశాల డైరెక్టర్లు కొప్పుల యాదగిరి రెడ్డి, పోతరాజు శంకర య్య,నాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు గోటూరి వెంకట సురేష్, బెతోజు సత్యనారాయణ, ఉయ్యాల బిక్షం, కృష్ణ, బూర్గు వెంకటేష్, ముభాషీర్, రఫిక్ లను సత్కరించారు. వారి నుండి ఆశీస్సులు అందుకు న్నారు. అంతకుముందు అనారోగ్య కారణాల వల్ల మృతి చెందిన పలువురు తోటి స్నేహితులకు, పాఠశాల కరస్పా ండెంట్ అక్కెనపల్లి వాసుదేవరావుకు నిమిషం పాటు మౌనం పాటించి, నివాళులర్పించారు. తరచూ ఇలాంటి సమ్మేళనాలు




ఏర్పాటు చేసుకొని ముం దుకు సాగాలని తీర్మానించుకున్నారు. ఆత్మీయ సమ్మేళ నాలు నూతన ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని కలిగిస్తాయని సత్కారం అందుకున్న ఉపాధ్యాయులు తెలిపారు. పూర్వ విద్యా ర్థులు రాపోలు వనజ, తడకమల్ల హరిత, కర్నె శ్వేత, రత్న గౌతమి, ముక్కాముల లివేందర్, బేతోజు శశిధర్, గుండె బోయిన వెంకటేశం, ముత్తినేని ఫణిందర్, బోయపల్లి ప్రేమ్ కుమార్, గోకారం అశోక్, ఊట్కూరి రేణుక, భూపతి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు భక్తి భావంను పెంపొందించుకోవాలి

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

ప్రజల భక్తి భావంను పెంపొందించు కోవాలని సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు గుత్తా నరసింహారెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని నిదానపల్లి మల్లన్న గుట్టపై భోగి పర్వదినమున పురష్కరించుకుని ఏర్పాటు చేసిన అన్నదాన



కార్యక్రమంను ఆయన ప్రారంభించారు. భక్తుల కోరిన కోరికలు తీర్చే శ్రీ మల్లికార్జున స్వామి కొలువై ఉన్న మల్లన్న గుట్ట అభివృద్ధికి దాతలు సహకరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండా బుచ్చిబాబు,వివిధ పార్టీల నాయకులు యువకులు పాల్గొన్నారు



# యాదవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం నీర్నెముల గ్రామ యాదవ సంఘం నూతన ఎన్నికైన పాలకవర్గం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను స్థానిక శివాల యం ఆవరణలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు బెతోజు సత్య నారాయణ శాస్త్రి, శశిధర్, యాదవ సంఘం అధ్యక్షులు ఆవుల క్రాంతి కుమార్, ఉపాధ్యక్షుడు కడారి నాగరాజు, కార్యదర్శి చల్ల పద్మ ఆనంద్, డైరెక్టర్ లు ఆవుల శ్రీధర్, కడారి స్వామి,కుల పెద్దలు ఆవుల ఎల్లయ్య, బొల్లం నరసింహ, ఆవుల నరసింహ,చల్ల సత్యప్రకాష్, ఆవుల సత్యనారాయణ, లింగయ్య, పర్వతాలు, రెవనాల నరసింహ, శ్రీరాములు, ఆవుల మల్లేష్, నరేష్, సాయి కుమార్, కడారి ఉపేందర్ పాల్గొన్నారు.



# మండల కేంద్రంలో రెడ్డి పరివార్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

## ప్రారంభోత్సవంలో పాల్గొన్న చింతలపాలెం ఎస్సై నర్రా అంతిరెడ్డి




**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలో రెడ్డి పరివార్ ఆధ్వర్యంలో మూడవ వార్షికోత్సవ సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో ముగ్గుల పోటీలను చింతలపాలెం ఎస్సై అంతి రెడ్డి ప్రారంభించడం జరిగింది . ఎస్సై మాట్లాడుతూ పల్లెల్లో ఇలాంటి సాంప్రదాయకమైన వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని మహిళలు చాలా ఉత్సాహంగా ముగ్గులు పోటీలో పాల్గొనడం చాలా







సంతోషమని యువకులు ముఖ్యంగా మద్యానికి బానిస కావద్దని అతివేగంతో వాహనాలు నడపవద్దని పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని తెలియజేశారు . చింతలపాలెం జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ ఆవరణలో ముగ్గుల పోటీలు, స్లో బైక్ క్రీడలు , ట్రాక్టర్ రివర్స్ పోటీలు , పిల్లలకు స్లో సైకిల్ పోటీలు , క్రికెట్,వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగింది . ఇట్టి పోటీలలో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగినది . ముగ్గుల పోటీల్లో పాల్గొన్న 80 మంది మహిళల ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేయడం జరిగింది . ముగ్గుల పోటీలు మొదటి బహుమతి కాకునూరి రూప, రెండో బహుమతి భీమిశెట్టి శ్రీజ, మూడో బహుమతి కట్టె ఇంద్రజ, నాలుగో బహుమతి రావుల భాగ్యలక్ష్మి, ఐదవ బహుమతి అంబడిపూడి మౌనిక గెలుపొందడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఉస్తేల నారాయణరెడ్డి , మోర్తాల సీతారెడ్డి, నంది రెడ్డి ఇంద్రారెడ్డి మోర్తాల వెంకటరెడ్డి , కమిటీ సభ్యులు యరబోలు రామిరెడ్డి, వెంకటప్ప రెడ్డి, వీరంరెడ్డి నరేందర్ రెడ్డి, నరసింహారెడ్డి,సుధాకర్ రెడ్డి,సుబ్బారెడ్డి వినోద్ రెడ్డి,గోవిందరెడ్డి,పల్లె రమేష్ రెడ్డి,నరేందర్ రెడ్డి,మామిడి వెంకటేశ్వర్లు ,మోర్తాల నాగిరెడ్డి, మామిడి వెంకటేశ్వర్లు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు .



# సెల్ టవర్ల నుండి ఆర్ఆర్ యు పరికరాలు చోరీ చేసిన దొంగ అరెస్టు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలో సోమవారం తెల్లవారుజామున పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పేషన్ ప్రో మోటార్ సైకిల్ పై వస్తున్న హిస్టరీ షీట్ ధీరావత్ నవీన్ ధీరావత్ తండా నుండి వస్తు పోలీసులను చూసీ తడబడుతూ పారిపోయేందుకు ప్రయత్నించగా అదుపులోకి తీసుకున్నామని రూరల్ సీఐ కె. వీరబాబు సోమవారం తెలిపారు. తీసుకుని విచారించగా గత ఏడాది జూన్ నెలలో శ్రీనివాస్ నగర్ గ్రామంలో ఎయిర్ టెల్ టవర్ నుండి బ్యాటరీ, జూలై నెలలో నందిపాడులోని ఎయిర్ టెల్ఆ టవర్ నుండి రేడియో రిమోట్ యూనిట్ పరికరాలను దొంగిలించి హైదరాబాద్లో అమ్ముకునేందుకు వెళ్తూ పట్టుబడ్డాడని ఆయన తెలిపారు. సుమారు రూ. 2. 5లక్షల విలువైన సామాగ్రి, దొంగతనాలకు వాడిన ప్యాషన్ ప్రో మోటార్ సైకిల్ కట్టింగ్ ప్లేయర్, సానస్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గతంలో నిందితుడికి రూరల్ పోలీసు స్టేషన్ లో 5 కేసులు, ఇతర స్టేషన్లలో 11 కేసులు, రూరల్ స్టేషన్లో సస్పెక్ట్ షీట్ తెరిచామన్నారు. అనేక సెక్షన్ల కేసులు నమోదు చేశామన్నారు. నిందితుడు నవీన్ ను స్థానిక జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా జ్యుడీషియల్ కస్టడీకి తరలిస్తూ ఆదేశాలిచ్చారని ఆయన తెలిపారు. ఆయన వెంట ఎస్ఐ -1 పి.లోకేష్, ఎస్ఐ -2 చల్లా వెంకటేశ్వర్లు ఎఎస్ఐ రాములునాయక్, కానిస్టేబుల్స్ సైదానాయక్, శంకర్, నాగరాజు, హోంగార్డు అనిల్ ఉన్నారు.

# తెలుగు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

## -మైనార్టీ నాయకులు నజీరుద్దీన్

**కుత్బుల్లాపూర్, అక్షిత న్యూస్ :**



తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల ప్రజలకు సంక్రాంతి (పొంగల్) పండుగ సంధర్భంగా మైనార్టీ సంక్షేమ సంఘం నాయకులు, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు, సీనియర్ పాత్రికేయులు నజీరుద్దీన్(నజీర్) శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఏర్పాటు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు పరస్పర సహకారంతో అభివృద్ధిలో పోటీపడి దేశంలోనే ఆదర్శ రాష్ట్రాలుగా నిలవాలన్నారు. ఈ సంక్రాంతి పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖ సంతోషాలతో రంగులమయంగా ఉండాలని, ప్రజలకు అంతా మంచే జరగాలని ఆకాంక్షించారు. పండుగ సందర్భంగా నగరం నుండి తమ తమ ప్రాంతాలకు వెళ్లిన వాళ్ళు సంతోషంగా పండుగను జరుపుకుని క్షేమంగా తిరిగి నగరానికి చేరుకోవాలని కోరారు.

# క్రీడలతోనే మానసిక ప్రశాంతత





## మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :**

క్రీడలతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని తలకొండపల్లి మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ పార్టీ కల్వకుర్తి సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం తలకొండపల్లి మండలంలోని చెన్నంపల్లి ( సిపిఎల్) ఇస్రాయి పల్లి( ఐపిఎల్) క్రికెట్ టోర్నమెంట్ ను సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రీడలు ఆడటం మూలాన మనిషి ఆరోగ్యంతో పాటు శరీర దారుఢ్యానికి ఎంతో ఉపయోగ ఉంటుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారుల ప్రతిభను ప్రభుత్వం వెలికి తీసి వారికి ప్రోత్సాహం అందించి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఇరుజట్ల క్రీడాకారులను ఆయన అభినందించి షేక్ హ్యాండ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గట్టు ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య, వీరన్నపల్లి మాజీ సర్పంచ్ లింగం గౌడ్, సింగల్ విండో డైరెక్టర్ గట్టిప్పలపల్లి కృష్ణయ్య, బిజెపి నాయకులు శేఖర్ రెడ్డి, వెల్జాల్ మాజీ ఉపసర్పంచ్ అజీజ్, నాయకులు మస్క వెంకటయ్య, పురం జంగయ్య, టీ షర్టు దాత వారణాసి వెంకటేష్, గట్టు రాఘవేందర్, శ్రీకాంత్, విలేఖరి రాజు, విజయ్ యాదవ్, రాఘవేందర్ గౌడ్, కిరణ్, రఘుగౌడ్, శివ మస్కరాజు తదితరు పాల్గొన్నారు

# ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు



**మాడుగులపల్లి అక్షిత ప్రతినిధి:**

మండల కేంద్రంలో డివైఎఫ్ఐ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు ముగ్గుల పోటీలలో యువతలు పాల్గొని గెలుపొందారు పోటీలలో మొదటి బహుమతి పుల్లెంల పల్లవి రెండో బహుమతి పుల్లెంల యమునా మూడో బహుమతి నిహారిక నాలుగో బహుమతి మౌనిక ఐదో బహుమతి మమత ఆరో బహుమతి సలోమి బహుమతులు గెలుచుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ డివైఎఫ్ఐ నాయకులు అలుగుబెల్లి నర్సిరెడ్డి, ఊర ఎల్లయ్య,యాదయ్య పాల్గొని బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు పుల్లెంల శ్రీకర్, మల్లారెడ్డి, చారి, రవి, ముత్తారెడ్డి,టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పుల్లెంల ఏడుకొండలు, లక్కీ, అరుణ్, ప్రసాద్,దర్శనం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికునికి ప్రభుత్వం 10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి

**మాడుగుల పల్లి అక్షిత ప్రతినిధి :**

మండలం ఆగమొత్కూరు గ్రామంలో నిన్న గ్రామపంచాయతీ విధి నిర్వహణలో ట్రాక్టరు పల్టీ కొట్టి మరణించిన కార్మికునికి ప్రభుత్వం నుండి పది లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాల నుండి గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు ప్రభుత్వం వేతనాలు పెంచాలని వారిని పర్మినెంట్ ఉద్యోగులుగా చేయాలని ఎన్నో ప్రభుత్వాలకు ఎంతోమంది పాలకులకు విన్నవించుకోవడం జరిగింది కానీ ఏ ప్రభుత్వమైనా నామమాత్రంగా 1000 ,2000 రూపాయల వేతనం పెంచి వారి తోటి 24 గంటల వెట్టి చాకిరి చేయించుకుంటున్న పరిస్థితి ఉన్నది ఎన్నో పోరాటాలు ఎన్నో ఉద్యమాలు చేసినప్పటికీ కూడా వారికి న్యాయం చేయలేని పరిస్థితుల్లో పాలకులు ఉన్నారు మాడుగులపల్లి మండలం ఏర్పడిన నాటినుండి ఈరోజు వరకు ఈ ప్రమాదాల ద్వారా ఇద్దరు కార్మికులు మరణించడం జరిగినది. మరణించిన కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవటానికి ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయ సహకారాలు లేనటువంటి పరిస్థితి ఉన్నది. కాబట్టి ఈ ప్రభుత్వం చనిపోయిన ఆగా మోత్కూర్ గ్రామపంచాయతీకి సంబంధించిన



కార్మికునికి 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలి. అలాగే వారి కుటుంబంలో అతని భార్యకి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఆ కార్మికుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆ కార్మికునికి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది .ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అధ్యక్షుడు కొండేటి నరసయ్య, కార్యదర్శి యాదమ్మ,మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధన,కార్మికులు కొలగొట్ల రాజశేఖర్ రెడ్డి, జానయ్య,నాగరాజు, లక్ష్మీనరసయ్య,లక్ష్మి,దాసు, ఆదాము, మురళి తదితరులు కార్మికుల అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

# నర్మెట స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు...

**నంగునూర్, అక్షిత ప్రతినిధి:**

నర్మెట్ట గ్రామంలో “నర్మెట్ట స్పోర్ట్స్ అసోసియేషన్” ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా ఈ టోర్నమెంట్ ప్రారంభానికి ముఖ్య అతిథులుగా రాజగోపాలపేట ఎస్ ఐ ఏండి అషిప్ మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్ రెడ్డి ,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొమ్మూరి రాజిరెడ్డి మాజీ సర్పంచ్ నార్లపురం శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మొతకని కనకయ్య,పుప్పాల నారాయణ ,నార్లపురం రామ్ మోహన్,హాజరు అయ్యారు వీరు మాట్లాడుతూ యువకులకు మానసిక ,శారీరక పరిణితి చెందాలంటే క్రీడలు చాలా అవసరమని, ఈ లాంటి కార్యక్రమాలు నిర్వహించడం అవసరమని తెలిపారు.

# భోగ బాగ్యాలతో రాష్ట్రం సుభిక్షంగా వెలుగొందాలి

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

భోగ బాగ్యాలతో రాష్ట్రం సుభిక్షంగా వెలుగొందాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు.సంక్రాంతి పర్వదినోత్సవాన్నిపు రస్కరించుకుని ఆయన రాష్ట్ర ప్రజలకు ఒక ప్రకటనలో శు భాకాంక్షలుతెలిపారుకుల,మతాలకు అతీతంగా సమస్త రాష్ట్ర ప్రజలు సంక్రాంతి పర్వదినాన్ని ఘనంగా జరుపుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారురాష్ట్రానికి వెన్నెముకగా నిలిచిన రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చేయూతతో ముందెన్నడూ లేని రీతిలో ధాన్యం దిగుబడి సాధించడం సంవత్సర కాలంలో ప్రభుత్వం సాధించిన అభివృద్ధికి ప్రతీకగా ఆయన అభివర్ణించారుఇది రైతునామ సంవత్సరమని రాష్ట్ర ప్రభుత్వం రైతుపక్షపాతి అని చెప్పడానికి యావత్ భారత దేశంలోనే తెలంగాణా రైతాంగం కనీవినీ ఎరుగని రీతిలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించడం అద్దంపడుతుందన్నారురాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు గాను గడిచిన ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ప్రాజెక్ట్ ల నిర్మాణాలను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసేందుకు గాను బృహత్తర ప్రణాళిక కలురూపొందించుకున్నామన్నారుఅభివృద్ధికి విద్యనే తొలిమెట్టు అని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం 5,000 కోట్ల అంచనా వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పాఠశాలలునెలకొల్పుతున్నట్లు ఆయనవెల్లడించారు.విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం కామన్ డైట్ ప్రవేశ పెట్టడంతో పాటు ఏక కాలంలో 40%డైట్ చార్జీలు,200% కాస్మొటిక్ చార్జీలు పెంచిన విషయాన్ని ఆయన గుర్తుచేశారుఅంతే గాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ వసతిగృహాలలో ఉంటూ విద్య నభ్యసిస్తున్న విద్యార్థులకు ఇకపై సన్న బియ్యం అన్నం వడ్డించ బోతున్నట్లు ఆయన తెలిపారుఅంతే గాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన నిరుపేదలందరికి తెల్ల రేషన్ కార్డులుమంజూరుచెయ్యడంతో పాటు తెల్ల రేషన్ కార్డుదారులందరికి సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారుపౌర సరఫరాల శాఖలో తెచ్చిన అనేక సంస్కరణలు అద్భుతమైన ఫలితాలు ఇచ్చాయని,గడిచిన దశాబ్దాకాలంగా బ్రష్టు పట్టిపోయిన నీటిపారుదల రంగాన్ని ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతున్నామన్నారు ఇదంతారాష్ట్రసర్వో ముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి అని ఇందులో రాష్ట్ర ప్రజలు భాగస్వామ్యం అయి ఇతోధికంగాతోడ్పాటునందించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు.



# మంచుకొండ ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సిఎం, మంత్రులు

### -ఉగాది నాటికి మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేయాలి

### -రాష్ట్ర నీటి పారుదల పౌర సరఫరాల శాఖల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఆయకట్టుకు సత్వరమే సాగునీరు సరఫరా చేసే పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ చేపట్టామని తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు.సోమవారం రఘునాథపాలెం మండలంలో రూ. 66.33 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న మంచుకొండ చిన్న నీటి ఎత్తిపోతల పథకం ఆన్ లెఫ్ట్ బ్యాంక్ ఆఫ్ ఎన్.ఎస్. ఎల్.బి.సి. నిర్మాణ పనులకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాష్ట్ర మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లతో కలిసి శంకుస్థాపన చేసారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అధికంగా ఆయకట్టు సాగు పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం కింద 54 కోట్లతో 2400 పైగా ఎకరాల ఆయకట్టు సాగు నీరు అందుతుందని అన్నారు. మంచుకొండ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందుకోబోతున్న రైతులకు డిప్యూటీ సీఎం శుభాకాంక్షలు తెలిపారు.గత పాలకులు చేయలేని పనులను సంవత్సర కాలంలోనే ఇందిరమ్మ రాజ్యంలో మనం అమలు చేశామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 10 లక్షల ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, 21 వేల కోట్ల రుణ మాఫీ అమలు చేశామని అన్నారు. జనవరి 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ వంటి మరో 4 కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.మనం చేపట్టే పనులను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో వ్యవసాయం ప్రాధాన్యంగా ఉందని, ఇక్కడ వ్యవసా యదారిత పరిశ్రమల ఏర్పాటుకు మనమంతా ప్రణాళిక ప్రకారం పని చేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు.ఖమ్మం జిల్లా ఇంచార్జ్, రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ 2500 ఎకరాలకు సాగు నీటి సరఫరా చేసేందుకు మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం 66 కోట్లతో చేపట్టిందని అన్నారు. సాగునీటి వసతి లేని పొలాలకు అపర భగీరథుడై మంత్రి తుమ్మల ప్రత్యేక కృషితో మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేయించారని అన్నారు.ఖమ్మం, నల్గొండ జిల్లాలో ప్రతి ఎకరానికి సాగునీటి సరఫరా చేసేందుకు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, దానికి అనుగుణంగా నిధులు మంజూరు చేసే ఆర్థిక శాఖ మంత్రి మన దగ్గర ఉండటం మన అదృష్టమని అన్నారు. రాష్ట్ర నీటి పారుదల పౌర సరఫరాల శాఖల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మంచుకొండ ఎత్తిపోతల పథకం చాలా మంచి పథకమని 54 కోట్ల ఖర్చుతో 27 చెరువుల క్రింద 2400 ఎకరాల ఆయకట్టు రావడం చాలా సంతోషకరమని అన్నారు. రాష్ట్రంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించే పనులకు ప్రాధాన్యత కల్పించామని అన్నారు.నేడు ఖమ్మం జిల్లా నాయకులు రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని, ముఖ్యమైన శాఖలు ఆర్థిక, వ్యవసాయ, రెవెన్యూ, హౌసింగ్ శాఖ లు మొత్తం ఖమ్మం జిల్లాకు ఉన్నాయని అన్నారు. డిసెంబర్ నెలలో ప్రభుత్వ బాధ్యతలు చేపట్టి ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం పని చేస్తున్నామని అన్నారు.గత పాలకులు కాళేశ్వరం పాలమూరు రంగారెడ్డి సీతారామ మొదలగు భారీ ప్రాజెక్టుల క్రింద 1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి నామమాత్రపు ఆయకట్టు మాత్రమే సాధించారని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకానికి 8500 కోట్లు ఖర్చు చేసిన ఒక్క ఎకరం ఆయకట్టు సాగులోకి రాలేదని అన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడంతో పాటు కొత్త పనులను చేపట్టి ప్రతి ఎకరానికి సాగునీరు సరఫరా చేసే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. వానాకాలంలో ఎన్నడూ లేని విధంగా మన దగ్గర 66.6 లక్షల ఎకరాలలో 153 లక్షల మెట్రిక్ టన్నులలో పండిందని అన్నారు. భారీ స్థాయిలో పండిన పంటను మద్దతు ధరపై పూర్తి స్థాయిలో కొనుగోలు చేశామని, సన్న రకం ధాన్యానికి మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేశామని అన్నారు. రాబోయే 4 సంవత్సరాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సాగునీటి పనులు పూర్తి చేస్తామని, ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు అందించే సీతా రామ ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తామని అన్నారు.తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రాజెక్టులను పూర్తి చేసి కాల్వల ద్వారా రైతులకు సాగు నీరు అందించే బృహత్తర బాధ్యతను సాగు నీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీసుకున్నారని అన్నారు. రాబోయే వానాకాలం నాటికి పనులు పూర్తి చేసి సాగునీటి సరఫరా చేసే అవకాశం ఉన్న పనులకు ప్రాధాన్యత క్రమంలో భూ సేకరణ చేయాలని, పనులు చేపట్టి బిల్లుల చెల్లింపు చేయాలని మంత్రి తుమ్మల తెలిపారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా లిఫ్ట్ కెనాల్ తవ్వితే వైరాకు నీళ్ళు వస్తాయని, లక్షన్నర ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు అవకాశం ఉంటుందని ప్రతిపాదిస్తే వెంటనే కాల్వ పనులకు నిధులు మంజూరు చేశారని మంత్రి తుమ్మల తెలిపారు.రాబోయే వానా కాలం పంట సీజన్ నుంచి మంచుకొండ ఎత్తిపోతల పథకం క్రింద సాగు నీరు సరఫరా చేస్తామని అన్నారు. జులూరుపాడు టన్నెల్ పూర్తి చేస్తే ఖమ్మం జిల్లాలో 10 నియోజకవర్గాలకు



గోదావరి జలాలు వస్తాయని అన్నారు. మున్నేరు నదికు వరద వచ్చినప్పుడు లింక్ కేనాల్ ద్వారా పాలేరు రిజర్వాయర్ నింపే ప్రతిపాదనలు ఉత్తమ్, భట్టి విక్రమార్క వద్ద ఉన్నాయని, వాటిని వెంటనే మంజూరు చేయాలని మంత్రి తుమ్మల కోరారు.ఈ సమావేశంలో ఖమ్మం సీపీ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి అశ్వారావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ ఇర్రిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత మాసోత్సవాలు



**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఈరోజు చేర్యాల సిఐ శ్రీను, కొమురవెల్లి ఎస్ఐ రాజు, సిబ్బందితో కలిసి కొమురవెల్లి కమాన్ వడ్డెర కాలనీ ప్రజలకు వాహనదారులకు యువకులకు మరియు ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడునిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు.

# పాలేరు నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

### -మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

సంక్రాంతి పండుగ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి తెలుగు ప్రజలందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.భోగి మకర సంక్రాంతి కనుమ పండుగల సందర్భంగా పాలేరు నియోజవర్గ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్రాల వాసులు వివిధ రాష్ట్రాలు విదేశాలలో స్థిరపడిన, నివసిస్తున్న తెలుగు వారందరికి కందాళ హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.భోగి మంటలు వేసేటప్పుడు పతంగులు ఎగరేసే సందర్భాలలో ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా అవసరమైన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఒక ప్రకటనలో మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి యువతకు హితవు పలికారు.కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో కలిసి సంక్రాంతి సంబురాలను ప్రశాంతంగా జరుపుకోవలసిందిగా కందాళ ఉపేందర్ రెడ్డి తెలుగు వారందరిని కోరారు.



## ఘనంగా నిమ్మల రామకృష్ణ గౌడ్ జన్మ దిన వేడుకలు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

హాఫిజ్ పెట్ డివిజన్ బి.ఆర్.ఎస్ మాజీ ఇంచార్జీ నిమ్మల రామకృష్ణ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా జరిగాయి. ఆదివారం రోజున ఉదయం వారి తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కలుసుకుని ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం హాఫిజ్ పెట్ లో అభిమానులు , వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కోమండ్ల శ్రీనివాస్ రెడ్డి, అత్తేపల్లి రాంప్రభు, బి.ఎస్.ఎన్ కిరణ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు రంగారావు, అశోక్ గౌడ్, వీరేశం గౌడ్, లక్ష్మీ నారాయణ గౌడ్ తదితరులు పాల్గొని రామకృష్ణ గౌడ్ జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

## ఘనంగా శ్రీశైలంలో చెంచు సంక్రాంతి ఉత్సవాలు

### చీరెలు,దుప్పట్లు, ప్లేట్స్, బెడ్ షీట్ల పంపిణి

**శాలిగౌరారం, అక్షిత న్యూస్ :**

శ్రీశైలం పుణ్యక్షేత్రం లో ప్రతి ఏటా జరిగే చెంచు సంక్రాంతి ఉత్సవాలను నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం తిరుమలరాయినిగూడెం చెందిన ఆర్ఎస్ఎస్ తెలంగాణ రాష్ట్ర సంఘటన్ అధ్యక్షులు చాడ రమేష్ చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నేపాల్ దేశ మంత్రి అనిత సాహు ముద్వి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రమేష్ చంద్ర రెడ్డి ప్రతి సంక్రాంతి పండుగకు నాగరికతకు దూరంగా ఉన్న చెంచులను గౌరవించడం అభినందనీయమన్నారు. పండుగను పురస్కరించుకొని చెంచులతో సహపంక్తి భోజనాలు చేశారు. విల్లంబులు(బాణాలు) పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం చెంచులకు చీర-సారె,బెడ్ షీట్లు,రగ్గులు,ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్వామి సిద్ధియోగితోపాటు ప్రముఖ స్వామీజీలు మరియు వివిధ రాష్ట్రాల ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా సూర్దేపల్లి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం సూర్దేపల్లి గ్రామంలో 1994 లో ఏడవ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు వెంకటగిరి సమీపంలోని మామిడి తోటలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అలనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకొని ఆటపాటలతో గడిపారు. సహ భక్తి భోజనాలు చేశారు. తమకు చదువు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్ణచంద్ర శ్రీనివాసరావు పద్మ అను శాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు శ్రీరాములు ఎటుకూరి నరేష్( ఆర్టీసీ ) నాయిని ఉపేందర్ కట్టా లింగారావు సైదా మాలకొండ రాయుడు రజిని వెంకటలక్ష్మి సుహాసిని తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# పేటలో గోదా దేవి కళ్యాణం





**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో గోదాదేవి కళ్యాణంలో పాల్గొన్న మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జగదీష్ రెడ్డి దంపతులు మరియు తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి దంపతులు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు వేనారెడ్డి దంపతులు మరియు భక్తులు పాల్గొన్నారు



# రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం

**చేర్యాల జనవరి 13 అక్షిత ప్రతినిధి:**

జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా సోమవారం చేర్యాల మండల కేంద్రంలోని ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పిస్తూ వాహనాదారులతో కలిసి పోలీస్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చేర్యాల సీఐ శ్రీను, ఎస్ఐ నిరేష్ మాట్లాడుతూ..రోడ్డు సేఫ్టీ గురించి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన బాధ్యత కలిగి ఉండాలన్నారు. దేశంలో ప్రతి నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగుతుండగా, ప్రతి మూడు నిమిషాలకు అదే రోడ్డు ప్రమాదంలో ఒకరు మృత్యువాత పడుతున్నారని తెలిపారు. ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని వాపోయారు. అనంతరం నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడుపుతామని వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు.



## మరి ముచ్చల గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్

### క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించిన మండల పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి మండలం మర్రి ముచ్చాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తురాయి నవీన్,మండల ఆర్గనైజర్ సెక్రెటరీ జంగని రవి, ఆధ్వర్యంలో నిర్వహించే క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించిన కొమురవెల్లిమండలఅధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి ఆలయ డైరెక్టర్ వాలాద్రి అంజి రెడ్డి, లింగంపల్లి కనకరాజు, సార్ల లింగం,దండ్యాల వెంకట్, నరసింహారెడ్డి,బొచ్చుఎల్లయ్య, చింతల రమేష్, ఉప్పల వంశీ, మరి ముచ్చాల గ్రామ నాయకులు,కార్యకర్తలు ప్రజలు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## బడ్జెట్‌లో కిసాన్ సమ్మాన్ నిధికి కేటాయింపులు

### పెంచిన మొత్తం అందచేసేలా ప్రణాళికలు

**న్యూఢిల్లీ, అక్షిత న్యూస్:**

ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న పూర్తి బడ్జెట్లో రైతులకు గుడ్ న్యూస్ రాబోతుంది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద వార్షికంగా వచ్చే మొత్తం పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. పలు వర్గాల సమాచారం ప్రకారం రైతులకు చెల్లించే వార్షిక మొత్తం రూ.6,000 నుంచి రూ.10,000 వరకు పెరుగుతుందని చెబుతున్నారు. దీంతో ఈ పథకంలో నమోదు చేసుకున్న రైతులందరూ దీని ప్రయోజనాన్ని పొందనున్నారు. బ్జడెట్ మొదటి రోజు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ విషయాన్ని ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. అయితే దీని గురించి అధికారికంగా ఎవరూ ప్రకటించలేదు. కానీ పెంచే ఛాన్స్ ఉందని అంటున్నారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి ఒక్కొక్కటి రూ. 2,000 చొప్పున మూడు వాయిదాలలో రూ. 6,000 అందిస్తుంది. ప్రతి వాయిదా చెల్లింపుల మధ్య నాలుగు నెలల అంతరం ఉంటుంది. తదుపరి విడత డబ్బును ఫిబ్రవరి మొదటి వారంలో విడుదల చేసే అవకాశం ఉంది. ఈ క్రమంలో బడ్జెట్లో ఈ మొత్తం పెంచిన తర్వాత, పెరిగిన మొత్తం చెల్లిస్తారా లేదా పాత వాయిదా వస్తుందా అని రైతులు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం రైతులకు పూర్తి ప్రయోజనం లభిస్తుంది.